ప్రజాశక్తి
శనివారం 11 ఫిబ్రవరి 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

చుక్కల భూములతో చిక్కులు

- 22ఎ రికార్డుల్లోకి ఎక్కించిన అధికారులు
- పల్నాడు జిల్లాలో తొలగని ఇబ్బందులు
- భూసేకరణ స్పష్టత లేకుండానే ఆంక్షలు
- వైఎస్సార్ పల్నాడు కరువు నివారణ పథకంపై ప్రతిష్టంభన

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి



గోదావరి-పెన్నా నదుల అనుసంధానం చేసేందుకు రూపొందించిన వైఎస్సార్ పల్నాడు కరువు నివారణ పథకంపై ప్రతిష్టంభన కొనసాగుతోంది. రైతులు వ్యతిరేకిస్తుండటంతో భూ సేకరణ పనులు ముందుకు సాగలేదు. అయితే రైతుల భూములను అధికారులు 22ఎ కింద క్రయ విక్రయాలు చేయకుండా నిరోధిస్తూ ఆన్‌లైన్‌లో చుక్కల భూములుగా మార్చారు. భూ సేకరణకు ప్రభుత్వం నిధులు కూడా విడుదల చేయకపోవడంతో అధికారులూ ప్రేక్షకపాత్రకు పరిమితమయ్యారు.

గోదావరి, పెన్నా నదుల అనుసంధానం పేరుతో గత టిడిపి ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్టుకు పేరును వైసిపి అధికారంలోకి వచ్చాక మార్చింది. వైఎస్సార్ పల్నాడు కరవు నివారణ పథకంగా నామకరణ చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం అమరావతి, పెదకూరపాడు, క్రోసూరు, సత్తెనపల్లి, రాజుపాలెం మండలాలలో ప్యాకేజి-1 కింద 2128.32 ఎకరాలను సేకరించాలని నిర్ణయించారు. అయితే ఇప్పటి వరకు 1143.32 ఎకరాలకే డ్రాఫ్టు డిక్లరేషన్ జారీ చేశారు. ప్యాకేజి-2 కింద మరో 1309.44 ఎకరాలు సేకరించాలని నిర్ణయించగా ఇప్పటి వరకు 1143.32 ఎకరాలకు డ్రాఫ్టు డిక్లరేషన్ జారీ చేశారు. మొత్తం ఏడు మండలాల పరిధిలో 23 గ్రామాల్లో 3052.85 ఎకరాల భూ సేకరణకు అధికారులు సన్నద్ధం అయ్యారు. రైతులు వ్యతిరేకించినా నోటిఫికేషన్‌లు జారీ చేశారు. ఈ ప్రక్రియ వివిధ దశల్లో ఉంది.

భూములు తీసుకోవాలని భావిస్తున్న గ్రామాల్లోని రైతులకు పరిహారం ఇంకా ఇవ్వలేదు. ఈ ప్రాజెక్టుకు భూములు తీసుకుంటారో; లేదో? స్పష్టత లేదు. అయితే ఈ భూములను ఆన్‌లైన్‌లో 22ఎ కింద (చుక్కల భూములు) రికార్డు చేశారు. భూ సేకరణ ముందుకు వెళ్లడం లేదు. రైతులు తమ భూములను విక్రయించుకోకుండా ఆన్‌లైన్‌లో కట్టడి చేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా పెదకూరపాడు నియోజకవర్గంలోని రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ప్రభుత్వం తాము ఆశించిన రీతిలో తమ భూములకు సొమ్ము ఇవ్వదు... తమను అమ్ముకోనివ్వదు.. తమ అవసరాలకు ఈ భూములను వినియోగించుకోలేకపోతున్నాం.. అని అమరావతి, క్రోసూరు, పెదకూరపాడు మండలాల రైతులు వాపోతున్నారు.

భూ సేకరణకు మొత్తం రూ.955.61 కోట్లు అవసరం 2లో



ఎస్ఐతో మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, ఇతర నాయకులు

డబ్బులిస్తాం.. మా బంగారాన్నివ్వండి..

- నగదుతో వచ్చి బ్యాంకు వద్ద బాధితుల ఆందోళన
- బంగారానికి మారుగా నగదు చెల్లింపులో మెలికపై ఆగ్రహం
- తలుపులు తీయకుండానే వెళ్లిపోయిన మేనేజర్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

తాము తీసుకున్న రుణాలను చెల్లిస్తామని, తమ బంగారం తమకు ఇవ్వాలని ఖాతాదారులు డిమాండ్ చేశారు. చెల్లించాల్సిన రుణం తాలూకు డబ్బుతో వచ్చి బ్యాంకు ఎదుట ఆందోళనకు దిగారు. మండలంలోని యూనియన్ బ్యాంకులో తనఖా పెట్టి బంగారం మాయమైన విషయం తెలిసిందే. బాధిత ఖాతాదారులకు మాయమైన బంగారం ధర చెల్లిస్తామని అధికారులు ఇటీవల హామీనిచ్చారు. అయితే ఆభరణాలు తరుగు, రాళ్ళు, నల్లపూసలు తీసేసి నికరంగా వున్న బంగారానికే బ్యాంకు నిబంధనల ప్రకారం ధర చెల్లిస్తామని చెప్పడంతో సిపిఎం ఆధ్వర్యంలో భాధితులు శుక్రవారం మరోసారి ఆందోళనకు దిగారు. బ్యాంకులోకి వెళ్లకుండా సిబ్బందిని అడ్డుకుని ప్రస్తుత బ్యాంకు మేనేజర్ నాగేశ్వరరావును నిలదీశారు. విషయం తెలిసిన పోలీసులు బ్యాంకు వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా 2లో



రహదారిపై రాస్తారోకో చేస్తున్న బాధితులు

చిట్టీల సొమ్ముతో పలాయనం

ప్రజాశక్తి-దాచేపల్లి

వైసిపి నాయకులని బంధువు చిట్టీల పేరుతో తమను మోసం చేసిందని పలువురు బాధితులు మండల కేంద్రమైన దాచేపల్లిలోని అద్దంకి - నార్కెట్‌పల్లి రహదారిపై శుక్రవారం రాత్రి రాస్తారోకోకు దిగారు. దాచేపల్లికి చెందిన వైసిపి నాయకుడైన కోటా కృష్ణ మేనకోడలు బుర్రి వెంకట నరసమ్మ పదేళ్లుగా చిట్టీలు నిర్వహిస్తోందని, అయితే డబ్బు చెల్లించకుండా ఒక్కసారిగా చేతులెత్తేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెపై చర్యలు తీసుకుని తమ డబ్బు తమకు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఇది తెలిసిన పోలీసులు అక్కడికి వెళ్లి ఆందోళనకారులకు నచ్చచెప్పారు. కేసు నమోదు చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమింపజేశారు. ఇదిలా ఉండగా చిట్టీల నిర్వాహకురాలు పలువురు మహిళలు, వ్యాపారులు వద్ద చిట్టీల పేరుతో వసూలు చేసి రూ.2 కోట్ల వరకూ టోకరా పెట్టినట్లు బాధితులు చెబుతున్నారు.

పాఠశాలలో విద్యార్థుల ఘర్షణ

- స్థానిక యువకుల సహకారంతో కర్రలతో దాడి
- చినకోండ్రుపాడు జెడ్‌పి పాఠశాలలో ఘటన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

గ్రామంలోని ఓ యువకుని వల్ల విద్యార్థుల మధ్య వచ్చిన వివాదం చిలికి చిలికి గాలివానైంది. ఒక గ్రూపుపై మరో గ్రూపు దాడితో పాఠశాల రణరంగాన్ని తలపించింది. మండలంలోని చినకోండ్రుపాడు జెడ్‌పి పాఠశాలలో శుక్రవారం తలెత్తిన ఘర్షణపై వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఓ యువకుని ప్రవర్తన కారణంగా పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు మనస్పర్థలొచ్చాయి. కొంత మంది విద్యార్థులు రెండు గ్రూపులుగా విడిపోయి 2లో



కర్రతో దాడికి వెళ్తున్న విద్యార్థి, దాడి చేయడానికి పాఠశాల గోడను దూకుతున్న యువకులు



సమావేశంలో మాట్లాడుతున్న కె.ధనలక్ష్మి

ఆశా వర్కర్లను ప్రభుత్వమే నియమించాలి

ఏపీ ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఆశా వర్కర్లను శానిటేషన్ కమిటీల ద్వారా నియమించడం వల్ల ఉన్నవారిని తొలగించి అధికార పార్టీ అనుయాయులతో భర్తీ చేస్తున్నారని, నియామకాలను ప్రభుత్వమే చేపట్టాలని ఎపి ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి డిమాండ్ చేశారు. వడ్డేశ్వరంలోని కెబి భవన్‌లో యూనియన్ రాష్ట్ర విస్తృత సమావేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనశ్రీ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం కష్టపడే వారినీ నాయకులు తొలగిస్తున్నారని, ఆశ వర్కర్లకు తీరని ద్రోహం జరుగుతోందని చెప్పారు. ఆశ వర్కర్స్‌ని రోజు సచివాలయంలో సాయంత్రం ఐదు గంటల వరకు ఉండాలని, సొంత డబ్బులతో రికార్డులు కొనాలని చెప్పడం అన్యాయం అన్నారు.

ఎవరైనా సెలవు అడిగితే అధికారులు డబ్బులు 2లో



పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పర్యావరణంపై పాఠశాల విద్యార్థులకు యాక్సిస్ బ్యాంక్ ఆధ్వర్యంలో రెండ్రోజులుగా నిర్వహిస్తున్న అవగాహనా కార్యక్రమాలు శుక్రవారం ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో స్థానిక బ్రాంచ్ మేనేజర్ ఎం.ఫల్గుణరావు మాట్లాడుతూ పట్టణంలో ఏడు విద్యాసంస్థల్లోని నాలుగు వేల మంది విద్యార్థులకు డ్రాయింగ్, రైటింగ్, క్రాఫ్ట్ విభాగాల్లో పోటీలు నిర్వహించామని, ప్రతిభ చూపిన 75 మందికి బహుమతులు అందించామని చెప్పారు. పోటీల్లో ఎఎంజి, మోడ్రన్ గ్రీన్ వ్యాలీ, భాష్యం, శ్రీచైతన్య, సాధినేని చౌదరయ్య, ఎస్‌పిటిఆర్‌కెఎం తదితర పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.



ప్రజాసమస్యలను తెలుసుకున్న ప్రత్యేకాధికారి

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని లగడపాడులో మండల ప్రత్యేక అధికారి వరప్రసాద్ ప్రజల సమస్యలను శుక్రవారం అడిగి తెలుసుకున్నారు. పల్లెనిద్రలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఎండిఒ నరసింహారావు తెలిపారు. ఉపాధి హామీ కూలీల సమస్యలు, గ్రామ గ్రీన్ అంబాసిడర్లను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు.



వృద్ధాశ్రమంలో చీరలు, పంచెలు పంపిణీ

ప్రజాశక్తి - వినుకొండ

విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో వెల్లటూరు రోడ్డులోని గుమ్మడి వృద్ధాశ్రమంలో శుక్రవారం వృద్ధులకు చీరలు, పం చెలు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత ఎనిమిదేళ్లుగా విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతినెలా మూడో శుక్రవారం ఈ తరహా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు గుమ్మడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. సంఘ సభ్యులు ఎ.రామలింగేశ్వరరావు, జి.జోజయ్య, పి.నారాయణరావు, టి.శేషయ్య, ఎం.విశర్మ పాల్గొన్నారు.

బుచ్చిపాపన్నపాలెంలో ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - రొంపిచర్ల

మండలంలో బుచ్చిపాపన్నపాలెంలో శుక్రవారం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టరు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి దంపతులు శుక్రవారం శంకుస్థాపన చేశారు. సంవత్సరంలోపు టిటిడి కళ్యాణ మండపం, వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులు పూర్తి అవుతాయని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పిల్లి ఓబుల్ రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ పి. రవీంద్రబాబు, సర్పంచ్ ఓర్సు జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

డబ్బులిస్తాం.. మా బంగారాన్నివ్వండి..

(మొదటి పేజీ తరువాయి)

రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ బంగారాన్ని మాయం చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. బ్యాంకులో ఎంత బంగారం మాయమైందో లెక్క తేల్చాలని, మిగిలిన బంగారం నాణ్యతను పరీక్షించాలని కోరారు. బ్యాంకు జిఎం, ఎజిఎం ఇక్కడికి వచ్చి బాధితులకు హామీనివ్వాలన్నారు. బాధితులకు ప్రతి రూపాయి సహా చెల్లించకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయానికి పెట్టుబడి కోసం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకోలేక తమ కొద్దిపాటి బంగారాన్ని బ్యాంకులో తనఖా పెడితే దాన్నీ కాజేయడం దుర్మార్గమన్నారు. దీనిపై బ్యాంకు ఉన్నతాధికారులు కలుగజేసుకుని బాధితుల్లో ఉన్న భయాందోళనలను పోగొట్టాలని కోరారు. అయితే బ్యాంకు మేనేజర్ మాత్రం బ్యాంకు తీయకుండానే అక్కడి నుండి వెళ్లిపోవడం గమనార్హం. కార్యక్రమంలో రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి వై.గోపాలరావు, కౌలురైతు సంఘం మండల కార్యదర్శి పి.మహేష్, ప్రజా సంఘాల నాయకులు ఎం.నరసింహారావు, బి.రామారావు, డి.నాగేశ్వరరావు, జె.భగత్, రైతులు పాల్గొన్నారు.



విత్తన బాధిత రైతులకు పరిహారం జాప్యమెందుకు

ప్రజాశక్తి - అచ్చంపేట

రైతులందరికీ నష్టపరిహారం అందే వరకూ ఉద్యమిస్తామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య స్పష్టం చేశారు. మండలంలోని తాళ్లచెరువు గ్రామంలో గంగా కావేరి రకానికి చెందిన సిక్సర్ పత్తి విత్తనాలు సాగు చేసి నష్టపోయిన రైతులకు పరిహారం అంశమై రైతులతో కలిసి రైతు భరోసా కేంద్రం అధికారులను శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ పొలాలను అధికారులు పరిశీలించారని, రైతులు నష్టపోయారని కూడా నిర్ధారించారని, అయినా డిఎన్ఎ రిపోర్టు అంటూ రైతులను మభ్యపెడుతున్నారని విమర్శించారు. రైతులను ఆదుకోవడంలో కాలయాపన ఎందుకని ప్రశ్నించారు. రైతులకు త్వరగా పరిహారం ఇవ్వకుంటే ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు వై.గోపాలరావు, సిఐటియు, రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు గుంటూరు విజయ్‌కుమార్, జి.రవిబాబు, ఎ.ఆంజనేయులు, వి.హనుమంతరావు, వెంకటేశ్వర్లు, ఆర్.వెంకటేశ్వర్లు, బాధిత రైతులు పాల్గొన్నారు.

పాఠశాలలో విద్యార్థుల ఘర్షణ

(మొదటి పేజీ తరువాయి)

ఐదు రోజులుగా పరస్పరం కలహించుకుంటున్నారు. వీరికి స్థానిక యువత తోడవడంతో అదికాస్త కులం రంగు పులుముకుంది. ఈ క్రమంలో గురువారం సాయంత్రం పాఠశాల అయిపోయాక బడి బయట గొడవ పడ్డారు. ఇది సహించలేదని రెండో గ్రూపు శుక్రవారం మరింత రెచ్చిపోయి కర్రలు తీసుకుని పాఠశాలకు చేరుకున్నారు. అప్పటికే పాఠశాలకు తాళం వేసి ఉండడంతో గోడలు దూకిమరీ వచ్చి తరగతి గదిలో ఎఫ్ఎ3 పరీక్షలు రాస్తున్న వారిపై దాడి చేశారు. ఇది చూసిన మిగతా విద్యార్థులంతా భయంతో కేకలు పెట్టుకుంటూ బయటకు పరుగులు తీశారు. ఉపాధ్యాయులు సైతం ఏమీ చేయలేని స్థితిలో చూస్తూ ఉండిపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు పాఠశాలకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఘర్షణలో ఇద్దరు ముగ్గురు విద్యార్థులు గాయపడ్డంతో వారిని ఆస్పత్రికి పంపించారు. గొడవకు కారణాలపై స్థానికులతో ఎస్ఐ ఆరోగ్యరాజ్ మాట్లాడారు. గొడవకు కారకులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సాయంత్రం స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారని తెలిసింది. ఇదిలా ఉండగా పాఠశాలలో ఘర్షణపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. గతంలో ఎప్పుడూ ఇలా లేదని, ఇంత జరుగుతుంటే హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. ఇలాగైతే తమ విద్యార్థులను మరో పాఠశాలకు పంపిస్తామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



దాడిలో విద్యార్థి తలకు అయిన గాయం

అంబేద్కర్‌ను దూషించిన హమారా ప్రసాద్‌పై కేసు నమోదు

ప్రజాశక్తి-తెనాలి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను సోషల్ మాధ్యమాల్లో దూషించిన హర్ష ప్రసాద్ ఉరఫ్ హమారా ప్రసాద్‌పై తెనాలి మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో శుక్రవారం కేసు నమోదైంది.హమారా ప్రసాద్ అనే వ్యక్తి సోషల్ మాధ్యమాల్లో అంబేద్కర్ గురించి అవహేళనగా మాట్లాడుతూ తాను ఆరోజుల్లో ఉన్నట్లయితే.. గాంధీని గాడ్సే కాల్చివేసినట్లుగా అంబేద్కర్‌ను తాను కాల్చి వేసే వాడిననే పోస్ట్ పెట్టాడని,తమ మనో భావాలు దెబ్బతిన్నాయని, అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గుమ్మడి ప్రకాశరావు 3 టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అతను మాట్లాడిన వీడియోను పెన్‌డ్రైవ్‌లో భద్ర పరచి పోలీసులకు అందజేశారు. ఈ మేరకు హమారా ప్రసాద్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ. యు.శ్రీనివాసులు తెలిపారు.

చుక్కల భూములతో చిక్కులు

(మొదటి పేజీ తరువాయి)

అవుతాయని అంచనా వేశారు. కానీ నిధులు రాలేదు. మరో వైపు భూ సేకరణను పలు గ్రామాల్లో రైతులు వ్యతిరేకించారు. ఈ ప్రాజెక్టు కోసం మొత్తం 66.60 కిలో మీటర్ల మేరకు కాల్వలు తవ్వాలని, ఇందుకు 3052.85 ఎకరాలు భూమి అవసరం అవుతుందని అంచనా వేశారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఈ ప్రాజెక్టు పనులు ఎప్పటికి పూర్తవుతాయననదీ ప్రశ్నార్థకంగా మారింది. సాగర్ ఆయకట్టుకు రోజుకు ఏడు వేల క్యూసెక్కుల నీటిని ఐదు ఎత్తిపోతల ద్వారా గోదావరి నీటిని ఎత్తిపోసేలా ప్రాజెక్టు పనులు రూపకల్పన చేశారు. హరిశ్చంద్రపురం, లింగాపురం, ఉయ్యం దన, గంగిరెడ్డిపాలెం, నకరికల్లులో ఎత్తిపోతల పథకాలను నిర్మించాలని ప్రణాళిక రూపొందించారు. గోదావరి జలాలను కృష్ణా నది ద్వారా సాగర్‌లోకి మళ్లించాలన్న ఆలోచన చేసినా ఈ ప్రణాళికలన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి. కానీ రైతుల భూములను ఆన్‌లైన్‌లో నిషేధిత భూములుగా చూపడం వల్ల వారి బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి.

ఆశా వర్కర్లను ప్రభుత్వమే నియమించాలి

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ చేయడం సిగ్గుచేటన్నారు. ఆశా వర్కర్లకు సంబంధం లేని పనులు చేయిస్తున్నారని, వ్యాక్సిన్ బాక్సులు తీసుకు రావడం, పనుల ఆన్‌లైన్ తదిర పనులనూ అప్పగిస్తున్నారని చెప్పారు. ఈ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్లను ముట్టడించనున్నట్లు ప్రకటించారు. సమావేశంలో కమల, సౌభాగ్యం, రాఘవమ్మ, సుధారాణి,అన్నపూర్ణ,పద్మ,శివకుమారి పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక 23వ వార్డులోని కోట్నాలా్స బజారు నివాసి షేక్ ఫరీద్ బి (46) అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఆమె పేరు వైఎస్సార్ బీమాలో నమోదై ఉండటంతో నామినీకి రూ.10 వేల ఆర్థిక సహాయంను కౌన్సిలర్ తుమ్మలగోడు నన్నేసా చేతుల మీదగా అందజేశారు. సకాలంలో స్పందించిన హనుమాన నగర్ అడ్మిన్ నెల్లూరి శ్రీనివాసరావు, వార్డు వాలం టీర్లకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

మున్సిపల్ ఉద్యోగి పై దాడి

ప్రజాశక్తి - తెనాలి

పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ ఉద్యోగిపై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. వివరాల ప్రకారం శుక్రవారం సాయంత్రం కార్యాలయ పని వేళలు ముగిసే సమయంలో కొందరు వ్యక్తులు రెవెన్యూ విభాగంలోకి వచ్చారు. అధికార పార్టీకి చెందిన ఓ కౌన్సిలర్‌తో వచ్చిన వారంతా అక్కడ బిల్ కలెక్టర్‌తో వాగ్వాదానికి దిగారు. గమనించిన సహోద్యోగులు సర్దిచెప్పి వారిని బయటకు పంపించారు. కొద్దిసేపటికి బిల్ కలెక్టర్ కార్యాలయం నుంచి బయటకు వచ్చే సమయంలో తిరిగి వారంతా కలిసి అతనిపై కార్యాలయంలోనే దాడి చేసినట్లు సిబ్బంది చెబుతున్నారు. దాడిలో ఉద్యోగి కంటికి గాయమైంది. రెవెన్యూ విభాగం సిబ్బంది వెంటనే విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. దీనిపై సోమవారం విధుల బహిష్కరణకు సిబ్బంది సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. అయితే కార్యాలయంలోనే ఉద్యోగిపై దాడికి పాల్పడిన ఘటనపై ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

నెగెటివ్ ఆలోచనలకు తావివ్వొద్దు


యూనివర్సటల్ కాలేజీలో క్రీడా ఉత్సవం ముగింపు

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని డోకిపర్రు యూనివర్సల్ కాలేజ్‌లో రెండ్రోజులుగా నిర్వహిస్తున్న జాతీయ సాంకేతిక సాంస్కృతిక క్రీడా ఉత్సవం 2కె23 శనివారం ముగిసింది. ముగింపు వేడుకలకు రాష్ట్ర డిజిపి, కంట్రోలర్ ఆఫ్ మెట్రోలజీ కెఎంఆర్ కిషోర్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ మర్రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కిషోర్‌కుమార్ మాట్లాడుతూ నెగిటివ్ ఆలోచనలకు మనసులో ఎప్పుడూ స్థానమివ్వొద్దని, మనపై మనం నమ్మకం ఉంచాలని అన్నారు. ప్రతిఒక్కరిలోనూ ఏదో ఒక నైపుణ్యం ఉంటుందని, దాన్ని గుర్తించి సాధాణ చేస్తే జీవితంలో విజయం సాధించొచ్చని చెప్పారు. విద్యార్థి దశ ఎంతో కీలకమని, ఇప్పుడు వేసే అడుగులే భవిష్యత్‌ను నిర్దేశిస్తాయని ఉద్బోధించారు. ఫాదర్ మర్రెడ్డి మాట్లాడుతూ వివిధ కళాశాలలకు చెందిన 600 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఏసీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కనపాల జోసెఫ్, ఉన్నవ కిరణ్ కుమార్, కళాశాల, ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ కేశవరెడ్డి, వివిధ విభాగధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.



నృత్య ప్రదర్శనలో విద్యార్థులు



బహుమతులు అందజేస్తున్న ఐపీఎస్ అధికారి కిషోర్ కుమార్

అదుపుతప్పి ఆటో బోల్తా
సెక్యూరిటీ గార్డు మృతి

ప్రజాశక్తి - రొంపిచర్ల

వేగంగా వస్తున్న ఆటో బోల్తా పడి ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని రామిరెడ్డిపాలెంలో గురువారం రాత్రి జరిగింది. ఈ సంఘటనలో ఒకరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మండలంలో ని బుచ్చిపాపన్నపాలెం గ్రామానికి చెందిన పాలవెల్లి రామయ్య (38) రొంపిచర్ల ఎస్.బి.ఐ ఎటిఎం వద్ద సెక్యూరిటీ గార్డు గా పనిచేస్తుంటాడు. విధుల నిమిత్తం తన స్వగ్రామం నుండి రొంపిచర్లకు ఆటోలో వస్తున్నాడు. వేగంగా వస్తున్న ఆటో



రామిరెడ్డిపాలెం వద్దకు రాగానే అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న రామయ్యకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న



మృతుడు రామయ్య

నరసరావుపేట రూరల్ సిఐ భక్తవత్సల్ రెడ్డి, ఎస్.ఐ సురేష్ బాబు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. రామయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. నరసరావుపేట ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సంఘటన స్థలానికి వెళ్లారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, అతని కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.



వాహనాల చోరీ కేసులో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - నకరికల్లు

వాహనాల చోరీ కేసులో ఇద్దర్ని పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు.ఎస్సై సురేష్ తెలిపిన వివరాల ప్రకారం కారంపూడి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన కొలకాని చిన వెంకయ్య తన వాహనాన్ని, చల్లగుండ్లలోని కోటిరెడ్డి హోటల్ వద్ద ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేశారని ఈ నెల 7వ తేదీన ఫిర్యాదు చేశాడు. పోలీసులు బైకు దొంగతనాలపై నిఘా ఏర్పాటు చేసి చల్లగుండ్ల గ్రామానికి చెందిన కుంబా.వీర బ్రహ్మయ్య, కుంబా. సాంబ శివరావులను బట్టీ వద్ద అదుపులోకి తీసుకొని విచారణ చేశారు. వారి వద్ద నుండి 9 లక్షల 74 వేల 700 రూపాయల విలువ గల 17 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే, ఈ నెల 1వ తేదీన నకరికల్లు కొండపై ఉన్న లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలోని హుండి పగల గొట్టినట్లు తెలిపారు. హుండీలోని రూ.700 రికవరీ చేసినట్లు చెప్పారు. నకరికల్లు, నరసరావుపేట, బల్లికురవ, మండలాల పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహన దొంగతనాలు చేశారని చెప్పారు. మరో నిందితుడు, గుంటూరు రూరల్ మండలం అంకిరెడ్డిపాలెంకు చెందిన వడ్లమాను శివారెడ్డి పరారీలో ఉన్నట్టు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు. దొంగలను పట్టుకోవడంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్, కానిస్టేబుల్ పార్థసారథి, జ్ఞానయ్య, చెన్నకేశవ వెంకటేష్‌లకు సత్తెనపల్లి డిఎస్‌పి బి.ఆదినారాయణ అభినందించి, రివార్డు ప్రకటించారు.



మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 1,02,730
మిర్చి ఎగుమతి	: 1,13,546
మిర్చి నిల్వ	: 70,485

మిర్చి ధరలు

రూపాయలలో

334	7,500 - 22,000
నెం.5	14,000 - 21,000
273	10,000 - 19,500
341	8,000 - 21,000
4884	14,000 - 17,000
నాన్ ఎసి	
తేజ	7,200 - 19,500
బడిగి	9,500 - 24,500
దేవనూరు డీలక్స్	9,500- 21,000
తాలుకాయలు	4,500 - 12,000

కూతుర్ని డాబా పైనుంచి తోసేసిన తండ్రి

ప్రజాశక్తి - యడ్లపాడు



యువతి తండ్రి వరప్రసాద్

తన కుమార్తె తరచూ ఫోన్లు మాట్లాడటాన్ని జీర్ణించుకోలేని తండ్రి ఒకరు మద్యం మత్తులో కూతురును ఇంటిపై నుంచి తోసేశాడు. ఈ ఘటన శుక్రవారం యడ్లపాడు మండలం ఉన్నవలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ఇంటర్ చదువుతున్న తన కూతురు ఫోన్ మాట్లాడుతుండటంతో అనుమానించిన తండ్రి ఆవేశంతో ఆమెను డాబా మీద నుంచి కిందకు తోసేశాడు. దీంతో తీవ్రంగా గాయపడ్డ యువతిని మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. యువతి తండ్రి కూరాకుల వరప్రసాద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తల్లి శోభారాణి ఫిర్యాదు మేరకు యడ్ల పాడు ఎస్ఐ రాంబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. యువతి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిసింది.



వాలంటీర్లు, మహిళ పోలీసులతో డీఎస్పీ ముఖాముఖి

ప్రజాశక్తి-ముప్పాళ్ల

గ్రామాల్లో జరుగుతున్న మంచీచెడూ విషయాలను గమనిస్తూ ఉండాలని, ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి స్టేషన్ కు అందజేయాలని వాలంటీర్లు, సచివాలయ మహిళ పోలీసులకు డిఎస్పి ఆదినారాయణ సూచించారు. మండల కేంద్రంలోని చాగంటివారిపాలెం రైతు భరోసా కేంద్రంలో వాలంటీర్లు, గ్రామ సచి వాలయ మహిళ పోలీసులతో శుక్రవారం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ వాలంటీర్లు, మహిళ పోలీసులు విధిగా పనిచేయాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో సమాచారం సేకరించాలని వారికి చెప్పారు. గ్రామాల్లో మహిళా పోలీసులు వాలంటీర్ల విధుల గురించి దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ముప్పాళ్ళ పోలీస్ స్టేషన్ ఎస్ఐ పట్టాభిరామయ్య,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుతో మహిళా కూలీ మృతి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు



షేక్ కాశింబి

పొట్ట కూటి కోసం కూలి పనులకు వెళ్లినా మహిళ వ్యవసాయ కూలీ పాముకాటుకు గురై మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చిన్న కొండ్రుపాడులో జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం చిన్న కొండ్రుపాడులోని షేక్ కాశింబి(37), యనమదలలోని మిరప పంట పొలంలో కలుపు తీసేందుకు వెళ్లింది. పొలంలో కలుపు తీస్తుండగా మును ములో పాము కాటు వేసింది. వెంటనే ద్విచక్ర వాహనంపై ఆమెను అత్యవసర చికిత్స నిమిత్తం ప్రత్తిపాడులోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకు వెళ్లారు. వైద్యులు అరగంట పాటు చికిత్స చేసిన ఫలితం లేకపోవడంతో ఆమె మృతి చెందింది. షేక్ కాశింబి నడింపాలెం పంచాయతి 10వ వార్డు మెంబర్. ఆమెకు భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. షేక్ కాశింబి మృతి వార్త తెలుసుకున్న నడింపాలెం పంచాయతి కార్యదర్శి షేక్ ఖాజావలి, ఆమెకు నివాళులర్పించారు.

ఉప్పలపాడు గురుకుల పాఠశాలలో పల్లెనిద్ర

ప్రజాశక్తి - నూజెండ్ల : మండలంలోని ఉప్పలపాడులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠ శాల, జూనియర్ కళాశాలల్లో పల్లెనిద్ర కార్య క్రమంలో భాగంగా నూజెండ్ల మండల స్పెషల్ ఆఫీసర్ బోయపాటి రవి బాబు. మండ లం ఎంపిడిఒ షేక్ జిలాని బాషా గురు వారం ఆ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని మౌళిక వసతులు, పారిశుద్ధ్యం, తరగతుల వివరాలను ప్రిన్సిపాల్ నాగేశ్వరమ్మను అడిగి వారు తెలుసు కున్నారు ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా ఈ పాఠశాలను సందర్శిం చినట్లు చెప్పారు. పాఠశాలలోని మౌళిక సదు పాయాలు, పారి శుద్ధ్యం, తర గతులు జరుగుతున్న తీరుపై విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. పాఠశాలలోని వసతులపై అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.



ధర్నా చేస్తున్న సిపిఐ నాయకులు, కార్యకర్తలు

అదానీ అక్రమాలపై దర్యాప్తు చేయాలి

ప్రజాశక్తి - నరసరావుపేట

కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ అన్నారు. ఈ మేరకు స్థానిక అరండల్‌పేటలోని యూనియన్ బ్యాంక్ సమీపంలో శుక్రవారం ధర్నా చేశారు. మారుతీ వరప్రసాద్ మాట్లాడుతూ దేశ ప్రజల భవిష్యత్తును, నిరుద్యోగ యువత భవితవ్యాన్ని మరచి, అంబానీ ఆదానీలకు ఊడిగం చేస్తు దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదాని అక్రమాస్తులపై దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో రైతు ఉద్యమం సందర్భంగా ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ధర్నాలో నాయకులు కె.రాంబాబు, మస్తాన్‌వలి, యు.రంగయ్య, వెంకట్, హర్ష, అంజిరెడ్డి, అచ్చిరెడ్డి, నరేష్, వెంకటేశ్వరరావు, అప్పారావు, రామారావు, శ్రీను పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని సిపిఐ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.వేణుగోపాల్ అన్నారు. అదానీ ఆర్థిక నేరాలపై విచారణను డిమాండ్ చేస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. తహశీల్దార్ కె.నగేష్‌కు వినతిపత్రం ఇచ్చారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి, పి.యిర్మీయా, నాయకులు వి.లక్ష్మీచెన్నకేశవ్, ఇసిరెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

యుటిఎఫ్ క్రోసూరు మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - క్రోసూరు


బొర్రా ఏడుకొండలు, కుంబా శ్రీనివాసరావు, జి.లూకా

యుటిఎఫ్ క్రోసూరు మండల నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా కె.శ్రీనివాసరావు, అధ్యక్షులుగా జి.లూకా, ప్రధాన కార్యదర్శిగా బి.ఏడుకొండలు ఎన్నికయ్యారు. ఎన్నికకు పరిశీలకులుగా జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ వ్యవహరించారు.



శ్రీనివాస్‌శర్మకు సత్కారం

ప్రజాశక్తి - వినుకొండ

ఉమ్మడి గుంటూరు జిల్లాల ఎపి జూనియర్ కాలేజెస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైన స్థానిక విశ్వసాయి జూనియర్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ యడవల్లి శ్రీనివాస్‌శర్మను రాష్ట్ర అధ్యక్షులు వి.వి ప్రసాద్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్ తదితరులు శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా విశ్వసాయి జూనియర్ కళాశాల అధ్యాపకులు, ఫిజిక్స్ ఫ్యాకల్టీ డాక్టర్ కె.రామారావు మాట్లాడుతూ వినుకొండకు చెందిన వారికి ఈ పదవి రావడం ఇదే తొలిసారని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వల్లి పావని, అధ్యాపకులు బి.రాఘవేంద్రరావు, ప్రసాద్, సుహాసిని, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులతో అధికారుల నిద్ర


ఈపూరులో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ప్రత్యేకాధికారి

ప్రజాశక్తి-ఈపూరు

మండల కేంద్రమైన ఈపూరు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఎంపిడిఒ ఉషాకిరణ్‌తో కలిసి మండల ప్రత్యేకాధికారి జి.వరలక్ష్మి గురువారం రాత్రి తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి సామర్థ్యాలను అంచనా వేయడంతోపాటు స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. దోమలు ఉధృతి ఎక్కువగా ఉందని విద్యార్థులు చెప్పడంతో కిటికీలకు మెష్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్టోర్ రూమ్ చీకటిగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సెల్‌ఫోన్ లైటు వేసుకుని సరుకులను, బిస్కెట్లపై గడువు తేదీలను పరిశీలించారు. మరుగుదొడ్లు, చేతి కుళాయిల వద్ద అపరిశుభ్రంగా ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. పాఠశాల స్థితిగతులపై ఉపాధ్యాయినులతో చర్చించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. రాత్రికి అక్కడే బస చేశారు.

గ్రామంలో పరిశీలన

శుక్రవారం ఉదయం స్థానిక ఎస్సీ కాలనీని సందర్శించారు. సర్పంచ్ పి.చెంచయ్య, తహశీల్దార్ సిహెచ్ జ్యోతికుమారి, ఉషాకిరణ్, పంచాయతీ కార్యదర్శి రమేష్‌తో కలిసి ఆ ప్రాంతంలో పర్యటించారు. డ్రాపౌట్స్ విద్యార్థులపై ఆరా తీశారు. పారిశుధ్య పనులను పరిశీలించి చెత్త సేకరణపై గ్రామస్తులతో మాట్లాడారు. చెత్తను సేకరించినందుకు గాను ప్రతి కుటుంబం రోజుకు రూ.2 చొప్పున చెల్లించాలన్నారు. గర్భిణీలకు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. చెత్త సంపద కేంద్రం వద్ద క్లాప్ మిత్రులతో ముఖాముఖి నిర్వహించారు. అంగన్వాడీ సూపర్‌వైజర్ చిన్నమ్మాయి, వ్యవసాయ శాఖ విస్తరణాధికారి అప్పారావు, సచివాలయ సర్వేయర్ భాస్కర్‌రెడ్డి, వ్యవసాయ సహాయకులు శేషు, ఆశ వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మండలంలోని రామకృష్ణాపురం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవాధికార కమిటీ చైర్మన్ డి.నాగవెంకటలక్ష్మీ శుక్రవారం తనిఖీ చేశారు. ఆహారం, వంటశాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వంటశాలలో చెడు వాసన వస్తోందని, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. తరగతి గదుల దగ్గరలో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోందని దాన్నీ తీసేయించాలని చెప్పారు. పాఠశాలలోని ఆర్వో ప్లాంట్ నిర్వహణపై పుస్తకాన్ని పెట్టి అందులో నమోదు చేయాలని సూచించారు.


రామకృష్ణాపురం గురుకులంలో సరుకులను పరిశీలిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి నాగవెంకటలక్ష్మీ

గురుకులంలో నీటి నమూనాల సేకరణ

మండలంలోని రామకృష్ణాపురం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నీటి నమూనాలను ఆరోగ్య సిబ్బంది శుక్రవారం సేకరించారు. పాఠశాలలో వినియోగించే నీటిలో ఇకోలి బ్యాక్టీరియా ఉండటంవల్ల బాలికలు అస్వస్థతకు గురైనట్టు గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు నిర్ధారించిన నేపథ్యంలో నమూనాలను రెండోసారి సేకరించారు. ఆర్వో ప్లాంట్‌లో బయటి, లోపలి భాగాల్లోని నీటిని, హ్యాండ్ వాష్ ఏరియా డార్మటరీ ప్రాంతాల్లో నీటిని సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించారు. కార్యక్రమంలో హెచ్ఇఒ వెంకట్రావు, ఖదీర్, హెల్త్ అసిస్టెంట్ షరీఫ్ పాల్గొన్నారు.

కార్మికులు, కర్షకులను విస్మరించిన మోడీ

- వ్యవసాయం కార్పొరేట్ శక్తులకు వెళ్లే విధంగా విధానాలు
- అడ్డుకోవడానికి ఏప్రిల్ 5న చలో ఢిల్లీ - అమరావతిలో కార్మిక, కర్షక సదస్సు


సదస్సులో మాట్లాడుతున్న ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, హాజరైన ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి - అమరావతి

బడా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా మోడీ పాలన సాగుతోందని, కార్మికులు, కర్షకులను పూర్తిగా విస్మరించారని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీశ్వరరెడ్డి విమర్శించారు. ఏప్రిల్ 5న నిర్వహించే చలో పార్లమెంట్ జయప్రదం కోసం మండల కేంద్రమైన అమరావతిలోని తల్లం బ్రహ్మయ్య స్మారక భవన్లో కార్మిక, కర్షక సదస్సు శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి సిఐటియు మండల కార్యదర్శి బి.సూరిబాబు అధ్యక్షత వహించారు. లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం నానాటికి రైతులు చేతుల్లోంచి కార్పొరేట్ శక్తుల్లోకి తరలిపోయే విధంగా మోడీ ప్రభుత్వ విధానాలున్నాయని అన్నారు. వ్యవసాయానికి పెట్టుబడులు రోజురోజుకూ పెరుగుతున్నాయని, పంటలకు మద్దతు ధరలూ దక్కడం లేదని, ఫలితంగా రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. వ్యవసాయానికి తీవ్ర నష్టం చేస్తున్న ఈ విధానాలను అమలు చేయడం ద్వారా రైతులను పొలాల నుండి తరిమేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నిందని విమర్శించారు. వర్షాలు బాగా కురిసి పంటలు పండించడానికి అనుకూలమైన పరిస్థితులున్నా కేవలం మద్దతు ధరలు లేనందువల్ల పల్నాడు జిల్లాలో లక్షలాది ఎకరాల భూమి బీడుగా మారుతోందని ఆవేదన వెలిబుచ్చారు. కనీస వేతనాల్లేని కార్మికుల జీవనమూ దుర్భరంగానే ఉందని, ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని చెప్పారు. పంటలకు మద్దతు ధరల చట్టం, వ్యవసాయం చేసే వారి చేతిలో భూమి, కార్మికులకు కనీస వేతనాలు, కనీస పెన్షన్ తదితర డిమాండ్లతో చలో ఢిల్లీని నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇందులో రైతులు, కార్మికులు, అన్ని రంగాల ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సదస్సులో ప్రజాసంఘాల నాయకులు ఎన్.వెంకటేశ్వరరాజు, షేక్ రఫీ, జి.కోటేశ్వరరావు, లీల, మొహిద్దీన్ వలి, పి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

విన్సెంట్ పాల్‌కు గౌరవ డాక్టరేట్

ప్రజాశక్తి - చిలకలూరిపేట



పట్టణానికి చెందిన సమాజ సేవకులు చుక్కా విన్సెంట్‌పాల్ గౌరవ డాక్టరేట్ అందుకున్నారని వైఎంసిఎ అధ్యక్ష, కార్యదర్శులు కె.రామ్మోహన్‌రావు, పులిపాటి కేనడి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1980 నుండి నిర్వహిస్తున్న సామాజిక, సేవా కార్యక్రమాలకు గాను మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్ హర్యానా సంస్థ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పేర్కొన్నారు. ఆయనకు అభినందనలు తెలిపిన వారిలో డిసిహెచ్ కాటయ్య, పెన్షనర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఎల్.ఆదినారాయణరెడ్డి, బి.మాణిక్యాలరావు, డాక్టర్ ఎస్.చంద్రమౌళి, ఎవి.శివయ్య, డి.బుచ్చిబాబు ఉన్నారు.

కమిషన్ నివేదికను బహిర్గతం చేయాలి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి, బోయ ఇతర సామాజిక తరగతుల వారిని ఎస్టీ జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో 52ను జారీ చేసిందని, దీన్ని తాము సహించబోమని ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీను నాయక్ అన్నారు. స్థానిక ఎన్ఆర్‌టి సెంటర్‌లోని సంఘం కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎస్టీ, బీసీల సామాజిక స్థితిగతుల అధ్యయనం కోసం ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ ఏ విషయాలను అధ్యయనం చేసిందో, ప్రభుత్వానికి ఏం నివేదించబోతోందో బహిర్గగం చేయాలని కోరారు. నివేదిక ఎస్టీలకు అనుగుణంగా లేకుంటే ఉద్యమిస్తామన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పి.వెంకటేశ్వర్లు

ట్రాన్స్‌పోర్ట్ బిల్లును రద్దు చేయాలి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ట్రాన్స్‌పోర్ట్ బిల్లు-2019ను రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వమూ జీవో 21ను రద్దు చేయాలని ఆటో యూనియన్ చిలకలూరిపేట డివిజన్ అధ్యక్షులు పి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు పల్నాడు జిల్లా ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్ యూనియన్ సమావేశం పి.రాజు అధ్యక్షతన స్థానిక ఏలూరు సిద్ధయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రవాణా రంగంలో పని చేస్తున్న వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయలని, 60 ఏళ్ల దాటిన ప్రతి డ్రైవర్‌కూ రూ.5 వేలు పెన్షన్ ఇవ్వాలని కోరారు. సీనియార్టీ ప్రకారం డ్రైవర్లకు బ్యాంకుల ద్వారా ఆటోలు ఇప్పించాలని, ప్రతి సెంటరులో ఆటో స్టాండ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ అంశాలపై యూనియన్ నిర్వహించే పోరాటాల్లో వర్కర్లంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు. రవాణా రంగంపై ఈనెల 15వ తేదీన గుంటూరులోని సిఐటియు కార్యాలయంలో సదస్సు ఉంటుందని, ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు ఆర్.లక్ష్మయ్య హాజరవుతారని, మార్చి మొదటి వారంలో యూనియన్ డివిజన్ మహాసభ చిలకలూరిపేటలో నిర్వహిస్తామని, వీటిల్లో రవాణా రంగం కార్మికులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఏప్రిల్ 5న కార్మిక, కర్షక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే చలో ఢిల్లీకి మద్దతుగా నిలవాలన్నారు. సమావేశంలో ఎస్.రామాంజనేయులు, వి.వెంకట్, ఎస్‌కె.సుభాని, జి.శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, మనోహర్, కె.నారాయణ, ఎ.నాగేశ్వరరావు, వెంకటప్రసాద్, బాలకృష్ణ, పాల్గొన్నారు.

స్పెషల్ గ్రేడ్ తెనాలి మునిసిపాలిటీలో అవినీతి

- అభివృద్ధిపై ధ్వజమెత్తుతున్న స్వపక్షం.. అవినీతిపై ఏసిబి తనిఖీలే నిదర్శనం
- స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ పరిస్థితిపై సర్వత్రా చర్చ

ప్రజాశక్తి-తెనాలి

అభివృద్ధి జపం చేస్తున్న పురపాలక సంఘానికి అవినీతి మకిలి అంటుకుంది. ఓ వైపు అధికార పార్టీ కౌన్సిలర్లే వార్డుల్లో పనులు చేయటంలేదని సమావేశాల్లో ధ్వజమెత్తుతుంటే, మరోవైపు అధికారుల అవినీతి పర్వం ఏసిబి విచారణ వరకూ వెళ్ళింది. ఇటీవల టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ విభాగాల్లో ఏసిబి అధికారులు తనిఖీ చేసిన సందర్భాలు, వరుసగా మూడు సమావేశాల నుంచి కౌన్సిల్‌లో అధికార పార్టీ కౌన్సిలర్లు ధ్వజమెత్తటం, మరి కొన్ని అంశాలపై ప్రతిపక్ష టిడిపి విమర్శలు పురపాక సంఘం దుస్థితికి అద్దం పడుతుంది. ఈ పిరిస్థితి సర్వత్రా చర్చనీయాంశమైంది. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.


వివరాలు వెల్లడిస్తున్న ఏసిబి డిఎస్పీ (ఫైల్)
ఏసిబి అధికారుల తనిఖీలు(ఫైల్)
పురపాలక సంఘు కార్యాలయం

తెనాలి పురపాలక సంఘం దాదాపు రెండు లక్షల మంది జనాభా, 40 వార్డులతో సెలక్షన్ గ్రేడ్ హోదా కలిగి ఉంది. వైసిపి పూర్తి స్థాయి మెజారిటీలో పాలకపక్షంగా ఉంది. సామాజికంగా, అర్థికంగా, రాజకీయంగా ఎంతో చైతన్యం కలిగిన పురపాలక సంఘానికి వాస్తవానికి ఐఎఎస్ హోదా అధికారి కమిషనర్‌గా ఉండాలి. కాని అందుకు భిన్నంగా పరిస్థితి ఉంది. గతంలో ఐఎఎస్ అధికారి గోపినాధ్ కమిషనర్‌గా వచ్చినా, రాజకీయ ఒత్తిళు ,, ఇతర కారణాలతో అతి తక్కువ కాలంలోనే బదిలీ అయ్యారు. ఈ పరిస్థితులు నూరేళ్ళ చరిత్ర కలిగిన పురపాలక సంఘ స్థాయిని దిగజార్చుతున్నాయన్న విమర్శలున్నాయి. పురపాలక సంఘం అభివృద్ధిపై అధికారులు, ప్రజాప్రతినిధులు చెబుతున్న మాటలకు, క్షేత్రస్థాయిలో పరిస్థితికి పొంతన లేదు. ఆ విషయం కౌన్సిల్ సమావేశాలతోనే తేటతెల్ల మౌతోంది. ఇటీవల జరిగిన సమావేశాల్లో కౌన్సిలర్లు తాడిబోయిన రామయ్య, గుంటూరు కోటేశ్వరరావు, మొఘల్ రహ్మత్ భేగ్, తదితరులు అధికారులపై ధ్వజమెత్తారు. వార్డుల్లో చిన్నచిన్న సమస్యలు కూడా అధికారులు పరిష్కరించటంలేదని, ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవటం లేదని వాపోయారు. ఆ సమయంలో అధికారులు జోక్యం చేసుకుని బిల్లుల చెల్లింపులో జాప్యంతో పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావటంలేదని చెప్పుకొస్తున్నారు. పనులు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పటం షరా మామూలైంది. కౌన్సిల్ సమావేశాల్లో ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్లకు తోడు అధికార పక్షం కూడా ధ్వజమెత్తటం అధికారులు, నాయకుల మద్య విభేదాలను చెప్పకనే చెబుతున్నాయని ప్రజలంటున్నారు. పురపాలక సంఘంలోని వివిధ విభాగాల్లో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కూడా ఓ కారణంగా వినిపిస్తుంది. ఈ పిరిస్థితులు ఏకంగా పురపాలక సంఘ ఆదాయానికి గండి కొట్టడంతోపాటు అవినీతికి దారితీస్తుంది.

పురపాలక సంఘానికి అవినీతి మకిలి

ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో అధికారులు చేతి వాటానికి పాల్పడుతున్నారు. ఫలితంగా అభివృద్ధి విషయం పక్కన పెడితే, పురపాలక సంఘానికి అవినీతి మురికి అంటుకుంది. తాజాగా అంటే గతనెల 25, 26 తేదీల్లో ఏసిబి అధికారులు పట్టణ ప్రణాళికా విభాగం, రెవెన్యూ విభాగంలో సోదాలు నిర్వహించటం ఇందుకు నిదర్శనం. ప్రణాళికా విభాగానికి సంబంధించి అనుమతుల్లేని కట్టడాలు పట్టణంలో విచ్చిలవిడిగా ఉన్నాయని, అనుమతులు పొందినా, దానికి భిన్నంగా కట్టడాలు జరుగుతున్నాయని, అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఏసిబికి అధిక సంఖ్యలో పిర్యాదులందాయి. దీనికి తోడు మున్సిపల్ సర్వేయర్ వద్ద సర్వేకు సంబంధించి అధిక సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, అవికూడా మామూళ్ళ కోసమేనని ఏసిబికి పిర్యాదులున్నాయి. దీంతో ఏకంగా ఏసిబి అధికారులు రంగంలోకి దిగారు. ప్రణాళికా విభాగంతోపాటు రెవెన్యూ విభాగంలోనూ తనిఖీలు చేశారు. కంప్యూటర్ డేటాను, అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించారు. అలాగే పిర్యాదుల్లో పేర్కొన్న భవనాలను కూడా ఏసిబి బృందం పరిశీలించింది. అనుమతుల్లేని కట్టడాలతో పాటు, అనుమతులకు భిన్నంగా నిర్మాణాలు జరుగుతున్నాయని, వాటిని ప్రణాళికా విభాగం అధికారులు పరిశీలించి కూడా చర్యలు తీసుకోలేదని, ఫలితంగా పురపాలక సంఘానికి రూ.లక్షల్లో నష్టం వాటిల్లినట్లు ఏసిబి డిఎస్పీ టివివి ప్రతాప్ కుమార్ వెల్లడించిన సంగతి తెలిసిందే. అలాగే సర్వే దరఖాస్తులు పెండింగ్‌లోఉన్నట్లు, రెవెన్యూ విభాగంలోనూ కొన్ని సమస్యలున్నట్లు గుర్తించి ఏసిబి బృందం నివేదికను తయారు చేసింది. కమిషనర్‌తో పాటు టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, సర్వే విభాగాలకు సంబంధించిన అధికారులను గుంటూరు ఏసిబి కార్యాలయానికి పిలిపించి, నివేదికపై సంతకాలు చేయించి ఉన్నతాధికారులకు పంపినట్లు సమాచారం. క్రమశిక్షణా చర్యలు ఏముంటాయన్నది వేచి చూడాల్సిందే. ఇప్పటికైనా అధికారులు స్పందించి, అభివృద్ధి పనులకు ఆటంకం లేకుండా, అవినీతికి ఆస్కారం లేకుండ చర్యలు తీసుకోవాలని, పురపాలక సంఘ ప్రతిష్టను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

అమరావతి కరకట్ట భూముల రైతుల్లో గుబులు

సిఆర్‌డిఎ కార్యాలయం ముందు హాజరుకావాలని నోటీసు


ప్రజాశక్తి-తాడేపల్లి



అమరావతి కరకట్ట భూములు (ఫైల్)

అమరావతి కరకట్ట వెంబడి భూములు గల రైతుల గుండెల్లో గుబులు మొద లైంది. కృష్ణానది కుడివైపు కరకట్ట విస్తరణకు రైతుల భూములు తీసుకోవాలని ప్రభుత్వం గతంలో నిర్ణయించింది. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు, రైతులు డిమాండ్ చేస్తున్న ధరలకు పెద్ద ఎత్తున వ్యత్యాసం ఉండటంతో గతంలో ఈ భూముల్లో సర్వేకు వచ్చిన అధికారులను వెనక్కి తిప్పి పంపించారు. అప్పటి నుండి రైతులకు, సిఆర్‌డిఎ అధికారులకు నాలుగైదు సార్లు అవగాహనా సదస్సుల పేరిట సమావేశాలు జరిగినా ఫలితం కనిపించలేదు. తాజాగా, డిసెంబర్ 12, 2022 సిఆర్‌డిఎ అధికారులు ఉండవల్లిలోని సంబంధిత భూముల యజమానులకు నోటీసులు పంపించారు. ఫిబ్రవరి 13,14 తేదీల్లో తుళ్లూరు సిఆర్‌డిఎ కార్యాలయంలో హాజరుకావాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. ఆ మేరకు భూమి సర్వే చేసి, హద్దులు నిర్ణయించి, రాళ్ల పాతేందుకు అధికారులు సిద్ధమైనట్లు సమాచారం. గతంలో కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు సిఆర్‌డిఎ అధికారులు ముందుకెళ్తున్నారు. తమకు సరైన నష్టపరిహారం అందలేదని గతంలో కరకట్ట పనులను రైతులు అడ్డుకున్నారు. అప్పటి నుంచి అధికారులు, రైతుల మద్య చర్చలు జరుగుతున్నా సమస్య ఒక కొలిక్కి రాలేదు. ఇప్పుడు మరోసారి అధికారులు తమ కార్యాలయానికి రమ్మని నోటీసులు జారీ చేయడంతో ఏం జరుగుతుందోనని రైతుల్లో ఉత్కంఠ రేపుతోంది. 14వ తేదీ తుళ్లూరులోని సిఆర్‌డిఎ కార్యాలయం ముందు తాము హాజరవుతామని రైతులు చెబుతున్నారు. 11,12 తేదీల్లో సిఆర్‌డిఎ కార్యాలయంలో అధికారులతో జరిగే చర్చల్లో తమకు న్యాయం జరగాలని బాధిత రైతులు కోరుతున్నారు. కరకట్ట అభివృద్ధికి తమ భూమలు ఇవ్వడానికి ఎటువంటి అభ్యంతరం లేదని రైతులు చెబుతున్నారు. అయితే, తమకు చట్ట ప్రకారం రావాల్సిన నష్టపరిహారం 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

డిఎంఅండ్‌హెచ్‌గా డాక్టర్ శ్రావణ్‌బాబు



ప్రజాశక్తి-గుంటూరు :జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిగా శుక్రవారం డాక్టర్ ఎ.శ్రావణ్‌బాబు పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సుమయా ఖాన్‌ను ప్రభుత్వానికి సరెండర్ చేసిన నాటి నుండి డాక్టర్ జె.హనుమంతరావు ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు. శ్రావణ్‌బాబు డిఎం అండ్‌హె చ్‌ఒగా నియమితులు కావటంతో హనుమంతరావు నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు, సిబ్బంది డాక్టర్ శ్రావణ్‌బాబుకు అభినందనలు తెలిపారు.

14,15 తేదీల్లో జిల్లా సైన్స్‌ఫేర్

ప్రజాశక్తి-గుంటూరు


మాట్లాడుతున్న డిఇఒ

స్థానిక అరండల పేటలోని సెయింట్ ఇగ్నీషియస్ ఎయిడెడ్ బాలికల పాఠశాలలో ఈనెల 14, 15 తేదీల్లో జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన 2023 నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ తెలిపారు. శుక్రవారం డిఇఒ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎకో ఫ్రెండ్లీ మెటీరియల్, హెల్త్ అండ్ క్లీన్‌లీనెస్, సాఫ్ట్‌వేర్ అండ్ యాప్స్, ఎన్విరాన్‌మెంటల్ అండ్ క్లైమెట్ ఛేంజెస్, మ్యాథమెటికల్ మోడలింగ్ ఈ ఐదు అంశాలపై విద్యార్థులు ప్రాజెక్టులు రూపొందించి ప్రదర్శిస్తారన్నారు. మండల స్థాయిలో ప్రదర్శనల్లో ఎంపిక చేసిన 85 ప్రాజెక్టులు ఈ ప్రదర్శనలో పాల్గొంటాయన్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రాజెక్టులను రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేయటం జరుగుతుందన్నారు. కావున అన్ని పాఠశాలల విద్యార్థులు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను సందర్శించి, విజ్ఞానం పెంపొందించుకోవాలని కోరారు. సమావేశంలో గుంటూరు ఎంఇఒ ఖుద్దూస్, ఉర్దూ డిఐ ఖాసిం, జిల్లా సైన్స్ అధికారి ఆర్.శివనాగేశ్వరరావు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఈమని అప్పారావు

చలో ఢిల్లీ జయప్రదం చేయండి

దుగ్గిరాల సదస్సులో నాయకులు పిలుపు

ప్రజాశక్తి - దుగ్గిరాల

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఢిల్లీ మహానగరంలో ఏప్రిల్ 5న లక్షలాదిమందితో జరిగే ఆందోళనలో రైతులు ,వ్యవసాయ కార్మికులు, పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు పిలుపునిచ్చారు. శుక్రవారం దుగ్గిరాల లోని అంజుమన్ షాది ఖానా లో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జరిగిన సదస్సుకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం దుగ్గిరాల మండల కార్యదర్శి జెట్టి బాలరాజు అధ్యక్షత వహించారు. అప్పారావు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి గత బడ్జెట్ కంటే 33శాతం నిధులు తగ్గించారని, ఉపాధి హామీని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేకమైందని , ఇది ఆదాని అంబానీ లకు ప్రయోజనం చేకూర్చే బడ్జెట్ అని విమర్శించారు. ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీ మహానగరంలో జరిగే ఆందోళన కార్యక్రమాలను విస్తృతంగా ప్రజానీకానికి తెలియజేసి వందలాది కుటుంబాలను కలవాలని కోరారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకర్ మాట్లాడుతూ ఢిల్లీ మహానగరంలో వ్యవసాయ చట్టాలు రద్దు కోసం రైతులు సంవత్సరపాటు ఆందోళన నిర్వహించారని, కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చిందని, ఆచరణలో హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. కరోనాకాలంలో దేశానికి సంపద సష్టించిన రైతాంగాన్ని ఆదుకోవాల్సింది పోయి బడ్జెట్లో నిధులు తగ్గించి మోసం చేసిందని విమర్శించారు. స్వామినాథన్ సిఫార్సులను అమలు చేసే వరకు అలాగే రైతు పండించిన పట్టుకు మద్దతు ధర ను చట్టం చేసే వరకు రైతాంగం పోరాటం చేస్తుందని తెలిపారు . సిఐటియు జిల్లా కార్యదర్శి వి. దుర్గారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటుందని నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేసిందని కనీసం కార్మికులు యూనియన్ పెట్టుకునే హక్కు కూడా లేకుండా చేసిందని దుయ్యబట్టారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి ,కౌలు రైతు సంఘం దుగ్గిరాల మండల కార్యదర్శి ఎం .నాగమల్లేశ్వరరావు, రైతు సంఘం నాయకులు వై. బ్రహ్మేశ్వర రావు ,సిఐటియు కార్యదర్శి గొర్రెపాటి శ్రీనివాసరావు, నాయకులు వి. సాంబశివరావు బి .అమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-తాడేపల్లి : 11వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సుందరయ్యనగర్, మహానాడు కరకట్ట, మహానాడు విద్యుత్ సబ్‌స్టేషన్, మణిపాల్ ఆసుపత్రి రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ డిఇ ఎ.సత్యనారాయణ, ఎఇ కె.నాగమల్లేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతుల సందర్భంగా తీసుకున్న నిర్ణయానికి స్థానికులు సహకరించాలని కోరారు.



నిరసనలో మాట్లాడుతున్న కాకుమాను నాగేశ్వరరావు

ప్రజావ్యతిరేక బడ్జెట్‌కు నిరసన

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టినప్రజా వ్యతిరేక బడ్జెట్ కు నిరసనగా శుక్రవారం పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్ లో సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సిపిఎం నాయకులు కాకుమాను నాగేశ్వరరావు మాట్లాడుతు వ్యవసాయానికి, ఉపాధి హామీ పనులకు నిధులు కోత విధించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వెంటనే బడ్జెట్ ని సవరించి నిధులను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ స్కీమ్‌లకు నిధులను పెంచాలని, రిక్షా ఆటో ముఠా కార్మికుల సమగ్ర చట్టం చేయాలని కోరారు. ఉధోగులకు జి.పి.ఎస్.చట్టాన్ని అమలు చేయాలని అన్నారు. ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ని సవరించి ప్రజలకు ఉపయోగపడేలా నిర్ణయం తీసుకోవాలన్నారు. కార్యక్రమం లో సిపిఎం మండల మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు, జంపని రామారావు, చుక్కా యానాదులు, మద్దూరి రమణ, ఫ్లణిదం భువనేశ్వరి, రిక్షా ఆటో కార్మికులు అంజి, శ్రీను, అంకమ్మ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లాలో 191 మందికి కళ్యాణమస్తు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా పథకం ద్వారా పల్నాడు జిల్లాలో 191 మంది జంటలకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున రూ. కోటి 70 లక్షల 5 వేలను వారి ఖాతాల్లోకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జమ చేశారని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తాడేపల్లి క్యాంపు కార్యాలయంలోని తన కార్యాలయం నుండి సిఎం ప్రారంభించగా పల్నాడు జిల్లా కలెక్టరేట్ నుండి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతేడాది అక్టోబరు 1 నుంచి డిసెంబరు 31 మధ్య వివాహాలు చేసుకుని అర్హత ఉన్నవారికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించినట్లు చెప్పారు. సాధారణ వివాహాలకు రూ.లక్ష, కులాంతర వివాహం చేసుకున్న వారికి రూ.లక్షా 20 వేలు, వికలాంగులకు రూ.1.5 లక్షలు ప్రోత్సాహకంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వైఎస్సార్ కళ్యాణమస్తు, ముస్లింలకు షాదీ తోఫా పేరుతో పథకం వర్తిస్తుందన్నారు. భర్త చనిపోయిన సందర్భంలో వితంతువుకు ప్రభుత్వం మినహాయింపు ఇచ్చిందన్నారు. ఆడపిల్లకు మొదటి పెళ్లికి మాత్రమే నగదు ప్రోత్సాహం అందుతుందన్నారు. పెళ్లి అయిన 60 రోజుల్లోపు http://gsws-nbm.ap.gov.in ద్వారా అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అన్ని గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వరుడుకి 21 ఏళ్లు, వధువుకు 18 ఏళ్లు వయస్సు నిండాలని, వధూవరులు కచ్చితంగా పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని సూచించారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు, చదువును ప్రోత్సహించడం కోసం పదో తరగతి నిబంధనను ప్రభుత్వం తెచ్చినట్లు వివరించారు. ఈ పథకానికి మూడెకరాల్లోపు మాగాణి, పదెకరాల మెట్ట, మాగాణి మెట్ట కలిపి 10 ఎకరాల్లోపున్న వారు, పట్టణ ప్రాంతాల్లో రూ.12 వేలు, గ్రామీణ ప్రాంతంలో రూ.10 వేలు నెలసరి ఆదాయం కలిగిన వారు అర్హులన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ పెన్షనర్ల కుటుంబాలకు వర్తించదని, పారిశుధ్య కార్మిక కుటుంబాలకు మినహాయింపు ఉందని తెలిపారు. సొంతంగా నాలుగు చక్రాల వాహనం ఉంటే అనర్హులని, ట్యాక్సీలు, ఆటోలు, ట్రాక్టర్లున్న వారికి మినహాయింపు ఉందని, విద్యుత్ వినియోగం నెలకు 300 యూనిట్లలోపు ఉపయోగిస్తేనే అర్హులని వివరించారు. ఆదాయ పన్ను చెల్లించేవారూ ఈ పథకానికి అర్హులు కాదన్నారు. పట్టణ ప్రాంతాల్లో వెయ్యి చదరపు అడుగులకు మించిన నిర్మాణ ఆస్తి ఉండరాదన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి బాలునాయిక్, జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఓబులు నాయుడు, మండల కో-ఆర్డినేటర్ నాగలక్ష్మయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


లబ్ధిదార్లతో పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్



ఉద్యాన పంటలతో అధిక లాభాలు

ప్రజాశక్తి - మాచవరం

మాచవరంలోని ఎంపిడిఒ కార్యాలయంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పంటల యాజమాన్యం, పిఎం కిసాన్, ఈ -కేవైసీ,రబీ పంట నమోదు, కొర్రలు, సాగు, వరిగలు,ఆముదం సాగు లాభాలతో పాటు మొదలైన అంశాల గురించి పిడుగురాళ్ల వ్యవసాయ సంచాలకులు బి. శ్రీకృష్ణదేవరాయలు చర్చించారు. ఉద్యాన వన పంటలు పండించడం అలవాటు చేసుకుని అధిక లాభాలను పొందాలని రైతులకు సూచించారు. సమావేశంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సిహెచ్ సింగరయ్య, జెడ్‌పిటిసి జె. శివ యాదవ్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ వి.రమేష్, డైరెక్టర్ ఎం.రాము, డిప్యూటీ తహశీల్దార్ సుబ్బారావు, చిట్టిప్రోలు గురవయ్య, వ్యవసాయ శాఖాధికారి కె.రామమ్మ, వ్యవసాయ సహాయకులు ఎం.నరసయ్య, ఎం.కరుణ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



పోషకాహారంపై గర్భిణులు, బాలింతలకు అవగాహన

ప్రజాశక్తి - నూజెండ్ల

గర్భిణులు, బాలింతలు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ జిలాని బాషా సూచించారు. స్థానిక అంగన్వాడీ కేంద్రాలను శుక్రవారం ఆయన సందర్శించారు. గర్భిణులకు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పిం చారు. మూడేళ్లు నిండిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని తల్లులకు సూచించారు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇచ్చే ఆహారం తినడం ద్వారా పిల్లలు బల ంగా ఉంటారని, వారిలో ఐరన్, రక్త శాతం పెరుగుతుందని చెప్పారు. అనంతరం అర్హు లకు బాలామృతం, బాలసంజీవిని అందజేశారు.కార్యక్రమంలో సూపర్‌వైజర్లు గంగాభవాని, శివనాగలక్ష్మి, కార్యదర్శి రమేష్ రెడ్డి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరునాళ్ల కోసం రోడ్డు విస్తరణ, మరమ్మతులు

ప్రజాశక్తి - నరసరావుపేట


రోడ్డు విస్తరణ పనులను పర్యవేక్షిస్తున్న వైసిపి నాయకులు దాసరి శ్రీనివాసరావు

ఈ నెల 18న మహా శివరాత్రి సందర్భంగా జరగనున్న కోటప్పకొండ శ్రీత్రికోటేశ్వర స్వామి తిరునాళ్ళకు రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు రాను న్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు, తిరునాళ్లకు వచ్చిన భక్తులు వెను దిరిగి వెళ్లే మార్గాన్ని మండలంలోని కొండకావూరు, పమిడిమర్రుల నుండి జెఎన్‌టియు కళా శాల మీదుగా గుంటూరు-కర్నూలు రహదారికి వెళ్లే విధం గా పోలీసుల ఆంక్షలు ఉన్నాయి. సర్పంచ్ దాసరి సుధారాణి ఆధ్వర్యంలో జరుగుతున్న పమిడిమర్రు గ్రామ పరిధిలో రోడ్డు విస్తరణ, మరమ్మతు పనులను గ్రామ వైసిపి నాయ కులు దాసరి శ్రీనివాసరావు శుక్రవారం పర్యవేక్షించారు. తిరునాళ్లకు వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా తమ గ్రామ పంచాయతి ఆధ్వర్యంలో జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.

'స్పెషల్ ఆఫీసర్స్ డే'పై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్పెషల్ ఆఫీసర్స్ డే కార్యక్రమంపై కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్సుహాల్ లో శుక్రవారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షా సమావేశం నిర్వ హించారు. మండల ప్రత్యేక అధికారులు గురువారం రాత్రి ఆయా మండలాల్లోని పంచాయతీలలో ఉన్న రెసిడెన్షియల్ వసతి గృహాలలో రాత్రి బస చేసి విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారా అని మండల ప్రత్యేక అధికారులను ఆయన ప్రశ్నించారు. కలెక్టర్ మాట్లాడుతూ మండల ప్రత్యేక అధి కారులు, మండల రెవెన్యూ అధికారులు, మండల విద్యా ధికారులు, ఎంపిడిఒలు, సచివాలయ సిబ్బంది, అసిస్టెంట్ ఇంజనీర్లతో ఆయా గ్రామాల్లో ట్రాన్సిట్ నడక నిర్వహించి సమస్యలను గుర్తించి, పరిష్కరించారో లేదో అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పారిశుధ్యం, డ్రాప్స్ ఔట్స్ పై దృష్టి సారించారా అని అడిగారు. జిల్లాలో 'మిషన్ శోభకత్' కార్యక్రమంలో భాగంగా చెక్క, ప్లాస్టిక్, పేపర్, ఐరన్ వ్యర్థాలను గుర్తించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఉన్న సామాగ్రిని ఫిబ్రవరి 16వ తేదీ నుంచి ప్రారంభించి 23 నాటికి గుర్తించాలని, 28 నాటికి రవాణాకు సంబంధించి చర్యలు చేపట్టాలని, మార్చి మూడో తేదీన వాటిని అనువైన ప్రదేశానికి తరలించాలన్నా అంశాలపై తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అవసరమైన సామాగ్రిని నాలుగో తేదీన ఆక్షన్ వేసేలా, పాత వాహనాలను సంబంధిత రవాణా శాఖ అనుమతితో వేలం వేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్చి 16 నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. పాత భవనాలను ఎన్ని గుర్తించారని అడిగారు. ఉండటానికి వీలు లేని వాటిని కూల్చి వేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆయుష్మాన్ భారత్, ఇ-కెవైసి, గృహనిర్మాణ శాఖకు సంబంధించి ఇళ్ళ నిర్మాణంలో రూఫ్ లెవెల్ వరకు పూర్తయిన గృహాల వివరాలను తెలుసుకున్నారు. ఉగాది నాటికి లబ్ధిదారులకు వంద శాతం ఇల్లు పూర్తి చేసి అంద జేయాలని ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారి వినా యకం, ఆయా శాఖల స్పెషల్ ఆఫీసర్స్, మండల అధికారులు పాల్గొన్నారు.

దుర్గి ఎస్ఐగా సతీష్



ప్రజాశక్తి- దుర్గి

దుర్గి ఎస్సైగా కె.సతీష్ శుక్రవారం ఉదయం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఎస్‌బి బ్రాంచి నుండి దుర్గి ఎస్సైగా తాను వచ్చినట్లు ఆయన తెలిపారు. అంతకు ముందు నాదెండ్ల మండలంలో కొంత కాలం ఎస్సై గా పనిచేశారు. ప్రస్తుతం ఇక్కడఎస్సైగా పని చేసిన తురకా వెంకటరమణ పెద కూరపాడు ఎస్సైగా బదిలీ అయ్యారు. 2022 డిశంబర్ 20న ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వెంకటరమణ, 2023 ఫిబ్రవరి 10న బదిలీ అయ్యారు.


వినయ్‌కుమార్‌ని అభినందిస్తున్న కళాశాల సెక్రటరి, కరస్పాండెంట్ రామశేషగిరిరావు తదితరులు



నందిగామలో అధికారుల పర్యటన

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

మండలంలోని నందిగామలో మండల స్థాయి అధికారులు శుక్రవారం పర్య టించారు. స్పెషల్ ఆఫీసర్ సుధాకర్, ఎంపిడిఒ జీవి సత్యనారాయణ, మం డల స్థాయి అధికారులు గ్రామంలోని కాలనీలను సందర్శించి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును పర్యవేక్షించారు. క్షేత్రస్థాయి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇందులో భాగంగా బడి మానేసిన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులకు అవ గాహన కల్పిం చారు. అదే విధంగా గర్భిణిలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ అందుతున్న విధానాన్ని, ఎస్‌డిజి సర్వేను పర్యవేక్షించారు. అనంతరం ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రంలో సంపూర్ణ పారిశుధ్యంపై సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఇఒ ఎ.శ్రీనివాసరావు, స్థానిక సచివాలయ సిబ్బంది, ఐసి డిఎస్ సూపర్‌వైజర్లు, ఎపిఎం, ఆశా కార్యకర్తలు, ఎఎన్‌ఎంలు, పంచాయతి సెక్రటరి, సర్పంచ్ బి.రమాదేవి పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - యడ్లపాడు: సబ్‌స్టేషన్‌లో, విద్యుత్ లైన్ల లైనుల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 గం టల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు యడ్లపాడు మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా విద్యుత్ శాఖ డిఈఈ ఆర్.అశోక్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. యడ్లపాడు, లింగారావుపాలెం, సం గం గోపాలపురం, చెంఘిజ్‌ఖాన్‌పేట, సొలస లోని గృహ, వాణిజ్య, చిన్న, భారీ పరిశ్రమలు, వ్యవసాయ సంబంధిత పనులకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

ఆల్ ఇండియా నెట్‌బాల్ పోటీలకు ఎంఎఎం ఫార్మసి కళాశాల విద్యార్థి

ప్రజాశక్తి - నరసరావుపేట

మండలంలోని కేసనపల్లిలో ఉన్న ఎంఎఎం ఫార్మసీ కళాశాలలో బి.ఫార్మసీ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థి పూనూరి వినయ్ కుమార్ ఆల్ ఇండియా నెట్‌బాల్ పోటీ లకు ఎంపికయ్యాడు. ఈ మేరకు కళాశాల సెక్ర టరి, కరస్పాండెంట్ మేదరమెట్ల రామశేషగిరి రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వ్యాయామ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ కళాశాలల పురుషుల నెట్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వినయ్‌కుమార్ ఆల్ ఇండియా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ నెల 14 నుండి 17 వరకు బెంగళూరులోని కర్ణాటక లోని లా యూని వర్సిటీలో నిర్వహించే అంతర విశ్వ విద్యాలయ పోటీల్లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ తరపున వినయ్‌కుమార్ పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా వినయ్‌కుమార్‌ను కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఫిజికల్ డైరెక్టర్ మనోజ్ అభినందించినట్లు పేర్కొన్నారు.

మొక్కజొన్న సాగును లాభసాటి చేసుకోండి

ప్రజాశక్తి - నరసరావుపేట

వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు సస్యరక్షణ యాజమాన్య చర్యలు చేపట్టి, మొక్కజొన్న సాగును లాభసాటి చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖాధికారి వి.నరేంద్రబాబు అన్నారు. మండలంలోని జొన్నలగడ్డలో శుక్రవారం రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న పైరును క్షేత్ర పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. మొక్కజొన్న పైరులో పేను బంక గుర్తించి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కత్తెర పురుగు ఉద్ధృతిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన యాజమాన్య చర్యలపై సాగు ప్రారంభం నుండి రైతులకు అవగాహన కల్పిస్తుండటంతో సమర్థవంతంగా దీనిని నివారించామన్నారు. గ్రామ స్థాయి నుండి రైతులకు సలహాలు ఇచ్చేందుకు వ్యవసాయ శాఖ సిబ్బంది అందు బాటులో ఉన్నట్లు చెప్పారు. గ్రామ వ్యవసాయ సహాయకులు జి.ఫిలిప్, గ్రామ రైతులు పాల్గొన్నారు.


మొక్కజొన్న పైరును పరిశీలిస్తున్న ఎఒ నరేంద్రబాబు

గుంటూరు నగరంలో రూ.57 కోట్లతో అభివృద్ధి పనులు

మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ కావటి శివనాగ మనోహరనాయుడు

ప్రజాశక్తి–గుంటూరు :గుంటూరు నగరంలో రూ.57 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు స్టాండింగ్ కమిటి ఆమోదం తెలిపింది. శుక్రవారం జిఎంసి స్టాండింగ్ కమిటీ సమావేశం మేయర్ కావటి శివనాగమనోహర్‌నాయుడు అధ్యక్షతన నిర్వహించారు. నగర కమిషనర్ కీర్తి చేకూరి, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్న ఈ సమావేశంలో మేయర్ మాట్లాడుతూ పార్టీలు, ప్రాంతాలు, కులమతాలకు అతీతంగా నగర సమగ్రాభివృద్దే ధ్యేయంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. మొత్తం 165 అంశాలకు సంబంధించిన పనులు ఆమోదించారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల పరిశీలనలో గుర్తించిన ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా డివిజన్ల వారీగా ప్రాధాన్యత క్రమంలో సిసి రోడ్లు, డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణాలకు, పార్కుల అభివృద్ధికి అమోదం తెలిపారు. రోడ్ల విస్తరణ జరుగుతున్న ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు, ప్రధాన రహదారులలోని ఐలాండ్‌ల అభివృద్ధికి, విలీన గ్రామాల్లో నూతనంగా సిసి డ్రైన్లు, రోడ్ల ఏర్పాటుకు ప్రత్యేక ఆమోదం తెలిపామన్నారు. అభివృద్ధి పనుల్లో ప్రధానంగా గోరంట్ల మేరి ప్రియ నగర్, తూర్పు బజార్ ల్లో రూ.98.90 లక్షలతో సిసి రోడ్లు, నరసరాపేట రోడ్ సాయి నగర్ మెయిన్ రోడ్ లో సిసి రోడ్ కి రూ.50 లక్షలు, మెడికల్ క్లబ్ రోడ్ సిసి రోడ్డుకు రూ.50 లక్షలు, ఆదర్శ నగర్‌లో రూ.34 లక్షలతో సిసి రోడ్డు, శాంతి నగర్‌లో రూ.50 లక్షలతో సిసి రోడ్డు, చుట్టగుంట నుండి చిలకలూరిపేట రోడ్డు బైపాస్ వరకూ విద్యుత్ పనులకు రూ.28 లక్షలు, గడ్డిమడుల కాలనీ 1 నుండి 4 వరకు రూ.46 లక్షలతో సిసి డ్రైన్స్, చిలకలూరిపేట రోడ్ తిరుపతమ్మ గుడి నుండి ఎన్‌ఆర్టి రోడ్ వరకు రూ.30 లక్షలతో డ్రైన్స్ , సుగాలి కాలనిలో రూ.49.40 లక్షలతో సిసి రోడ్, ఎన్.టి.ఆర్. కాలనీ 2 నుండి 5 లైన్ల వరకు రూ.49.90 లక్షలతో సిసి రోడ్లకు ఆమోదం తెలిపారు. సమావేశంలో స్థాయి సంఘ సభ్యులు నిమ్మల వెంకట రమణ, బొడ్డుపల్లి స్మిత పద్మజ, షేక్ జుమ్మాబి, మల్లవరపు రమ్య, నగర పాలక సంస్థ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ నాగేంద్ర కుమార్, ఎస్.ఈ. భాస్కర్, ఎంహెచ్‌ఓ డాక్టర్ భాను ప్రకాష్ అధికారులు పాల్గొన్నారు.

వెంగళాయపాలెంలో రేపు శంకర కంటి ఆసుపత్రి వైద్యశిబిరం

ప్రజాశక్తి–గుంటూరు

గుంటూరు రూరల్ మండలం, వెంగళాయపాలెం గ్రామంలోని పంచాయితీ ఆఫీసు వద్ద ఆదివారం పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి వారి ద్వారా ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ ఒక నల్లపాటి లలితకుమారి శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరం ద్వారా కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం అయిన వారికి ఉచితంగా చేస్తారన్నారు. కావున వైద్యశిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీకార్డు జిరాక్సులు, ఫోన్ నంబర్ తీసుకువాలని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నం 1 గంట వరకూ ఈశిబిరం ఉంటుంద న్నారు. ఈ సదుపాయాన్ని వెంగళాయపాలెం, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా వినియోగించు కోవాలని కోరారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

ప్రజాశక్తి –తెనాలి

నియోజకవర్గంలో అభివద్ధి పనులకు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ శ్రీకారం చుట్టారు. రూరల్ గ్రామం గుడివాడలో శుక్రవారం ఆయన రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివద్ధికి ప్రణాళికా బద్ధంగా పనిచేస్తు న్నట్లు చెప్పారు. పేదలకు నివేశన స్థలాలు కేటాయించి, గృహ నిర్మాణాలకు ప్రభుత్వ పరంగా సహకరిస్తున్నట్లు చెప్పారు. అభివద్ధి కార్యక్రమా లను, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు పిల్లి ఉమా ప్రణతి, తహసిల్దార్ కే రవిబాబు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మదర్సా నిర్వాహకులతో ఎపిసి సమావేశం

ప్రజాశక్తి–గుంటూరు : మదర్సాలలో ఉంటూ, చైల్డ్ ఇన్ఫోలో నమోదు కాని వారిని గుర్తించి, నమోదు చేయాలని సమగ్ర శిక్ష, ఏపిసి జి.విజయలక్ష్మి ఆదేశించారు. శుక్రవారం డిఇఒ కార్యాలయంలో మదర్సాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో 2989 మంది బడ ి బయట పిల్లలు ఉన్నట్లు గుర్తించామని, వారిలో 430 మందిని తిరిగి పాఠశాలల్లో ఎన్‌రోల్ చేయించినట్లు తెలిపారు. మిగిలిన వారు శాశ్వత వలసలో, నిర్దేశిత వయస్సు దాటిన వారు ఉన్నారన్నారు. ఇంకా ఎవరైనా బడిఈడు పిల్లలు బడి బయట ఉంటే మరోసారి పరిశీలించి, పాఠశాలల్లో చేర్పించటానికి చర్యలు తీసుకుంటున్నా మన్నారు. అదే విధంగా మదర్సాలలో కూడా చైల్డ్‌ఇన్ఫోలో నమోదు కాని వారిని నమోదు చేయించాలన్నారు. సమావేశంలో ఉర్దూ డిఐ ఖాసిం, మదర్సా నిర్వాహకులు పాల్గొన్నారు.

వారంలో ఒకరోజు డ్రైడే

ప్రజాశక్తి–తెనాలి:వ్యాధులకు దూరంగా ఉండాలంటే వారంలో ఓ రోజు డ్రైడే పాటించాలని జిల్లా వైద్యారోగ్యాధికారి డాక్టర్ జెహనుమంతరావు అన్నారు. పట్టణంలోని 29వ వార్డు 34వ సచివాలయం పరిధిలో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే ర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో వార్డు శానిటరి ఇన్‌స్పెక్టర్ సుధాకర్, అసిస్టెంట్ మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి, పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్.ఉమాకాంత్, సూపర్‌వైజర్ దీపాల శ్రీనివాస్, నవీన్, రషీద్. ఏఎన్‌ఎం రాణి తదితరులు పాల్గొన్నారు.

'బహుజనుల గెలుపు లక్ష్యంగా పోటీ'

ప్రజాశక్తి – మంగళగిరి : రానున్న సాధారణ ఎన్నికల్లో బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యమని పలువురు బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ అన్నారు. శుక్రవారం మంగళగిరి పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. అనంతరం గౌతమ్ బుద్ధ రోడ్ సమీపంలో గల ఈద్గా మైదానంలో సభ జరిగింది. ఈ సభలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికల్లో బహుజనుల రాజ్యాధికారి మే లక్ష్యంగా పనిచేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల బీసీల చేస్తున్న ఉద్యమానికి మద్దతు పలికారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారలు తనిఖీలు

ప్రజాశక్తి–తెనాలి:విద్యుత్ విజిలెన్స్ అధికారులు రూరల్ సెక్షన్‌లో తెనాలి టౌన్ సబ్ డివిజన్ పరిధిలో తనిఖీలు నిర్వహించారు. విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వివి చిరంజీవి స్థానిక చెంచుపేట కార్యాలయంలో వివరాలను వెల్లడించారు. గుంటూరు నుంచి వచ్చిన విజిలెన్స్ బృందం 68 బృందాలుగా విడిపోయి, మొత్తం 4392 సర్వీసులను తనిఖీ చేశారు. తనిఖీలలో 138 సర్వీసులు అదనపు లోడు వినియోగిస్తున్నట్లు గుర్తించి రూ.5.71లక్షలు అపరాధ రుసుం విధించారు. అలాగే విద్యుత్ చౌర్యంపై మూడు కేసులు నమోదు చేసి, రూ.1.80లక్షలు, అలాగే మాల్ ప్రాక్టీస్ కేసు ఒకటి నమోదు చేసి రూ.5వేలు అపరాధ రుసుం విదించినట్లు చెప్పారు.

టిజే కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ సత్యబాబు మృతి



ప్రజాశక్తి–తెనాలి:స్థానిక కొత్తపేట తాలూకా జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ పొణుగుపాటి సత్యబాబు(62) శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. స్థానిక బుర్రిపాలెం శివారులో నివిసించే ఆయన తెల్లవారుజామున తీవ్రమైన గుండెపోటుకు గురయ్యారు. కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అయితే ఆయన అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. సత్యబాబు కామర్స్ అధ్యాపకులుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జూనియర్ కళాశాల్లో, వెంకటగిరిలో పనిచేశారు. చవరిగా తాలూకా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పదవీవిరమణ చేశారు. ఆయన మృతదేహానికి కళాశాల సిబ్బంది, బ్రాహ్మణ పరిషత్ బృందం, పట్టణ ప్రముఖులు నివాళులర్పించారు.

కొత్త రఘురామయ్య కళాశాల విద్యార్థుల రక్తదానం

ప్రజాశక్తి – దుగ్గిరాల : విద్యతో పాటు సామాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొనడం అందుకు కాలేజీ వారు ప్రోత్సహించడం చాలా సంతోషకరమని ఇన్సాన్ గ్యాస్ ఏజెన్సీస్ అధినేత గద్దె శ్రీనివాస్ అన్నారు. స్థానిక క్రొత్త రఘురామయ్య మెమోరీ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జరిగిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొన్నారు. కాలేజీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి రాంబాబు మాట్లాడుతూ విద్యతో పాటు సామాజిక సేవ ఎలా చేయాలని తర్ఫీదు ఇస్తున్నట్లు తెలిపారు. తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు చెందిన బ్లడ్ బ్యాంక్ వారు ఈ శిబిరంలో రక్తాన్ని సేకరించారు.

తబలా విద్వాంసుడు సాంబశివారెడ్డికి సత్కారం

ప్రజాశక్తి – తెనాలి: శకపురుషుని శతజయంతి మహోత్సవాల్లో భాగంగా స్థానిక బోస్ రోడ్ లోని పెమ్మసాని థియేటర్లో శు క్రవారం ఎన్టీఆర్ నటించిన కదలడు వదలడు చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారథ్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలలో భాగంగా పట్టణానికి చెందిన ప్రముఖ తబలా విద్వాంసుడు వారే సాంబశివారెడ్డి ని థియేటర్ కమిటీ వారి ఆధ్వర్యంలో పట్టణ టిడిపి నాయకులు కె.ఏడుకొండలు, శేషగిరి, ఎం.నాగభూషణం సత్కరించారు.

గర్భిణులకు పరీక్షలు

ప్రజాశక్తి – ఫిరంగిపురం : వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ప్యామ్లీ డాక్టర్‌లో భాగంగా ఫిరంగిపురం మండలంలోని నుదురుపాడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డిడిఓ ఫరీనా బేగం ఆధ్వర్యంలో గర్భిణులకు బీపీ షుగర్, జలుబు దగ్గు ఆయాసం కిడ్స్, థైరాయిడ్, జ్వరాలకు హార్ట్ పేషెంట్లకు రక్త వృద్ధికి శుక్రవారం పరీక్షలు నిర్వహించారు. నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్లు చేయించుకున్న వారిని సందర్శించి తగిన సూచనలు ఇచ్చారు.

ఆర్‌బికెలో ఈ-కెవైసి చేయించుకోవాలి

మంగళగిరి రూరల్ : మంగళగిరి సబ్ డివిజన్ పరిధిలోని రైతులు తమ పంటలను నమోదు, ఈ కేవైసీ చేయించుకో వాలని వ్యవసాయ శాఖ, సహాయ వ్యవసాయ సంచాలకులు (రెగ్యులర్) మంగళగిరి జి. శ్రీనివాసరరెడ్డి సూచించారు. మంగళగిరి, తాడేపల్లి, తుళ్లూరు, తాడికొండ, మండలం రైతు సోదరులు రైతులకు పలు సూచనలు చేశారు. ప్రధాన పంట వేసిన తర్వాత వెంటనే క్రాప్ నమోదు చేయించు కోవాలని తెలిపారు. ప్రతి మండలంలో ఆర్‌బికెల్లో ఎరువులు అందు బాటు లో ఉన్నాయని, రైతులు కోనుగులు చేయవల సిందిగా తెలిపారు.

వర్సిటీలో ముగిసిన జువాలజీ జాతీయ సదస్సు

ప్రజాశక్తి – ఎఎన్‌యు :ఆచార్య నాగార్జున విశ్వవిద్యాల యంలో జువాలజీ అండ్ ఆక్వాకల్చర్ విభాగం ఆధ్వర్యంలో 9,10 తారీకుల్లో జరిగిన ఇమ్యునాలజీ, ఆక్వాటిక్ టాక్సికాలజీ అండ్ బయోడైవర్సిటీ జాతీయ సదస్సు శుక్రవారం ముగిసింది. ఈ సదస్సులో రెండవ రోజు విద్యార్థులు తమ తమ పరిశోధను ఓరల్ ప్రెజెంటేషన్ , పోస్టర్ ప్రజెంటేషన్ రూపంలో సదస్సుకు వచ్చిన వారందరికీ వివరించారు. ఈ ప్రజెంటేషన్‌కు న్యాయ నిర్ణేతలుగా డాక్టర్.ఎన్. సంపత్ కుమార్ మరియు డాక్టర్ సి.హెచ్.ఆంజని దేవి వ్యవహరించారు.విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రొఫెసర్ సునీత అందజేశారు.



అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి –మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం ఆత్మకూరు గణపతి నగర్ డాక్టర్ వైయస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో స్థానిక అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్నిమాపక పరికరాలు ఉపయోగించు విధానంపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిమాపక కేంద్రం లీడింగ్ ఫైర్ మేన్ వి శ్రీనివాసరెడ్డి హెల్త్ సెంటర్ సిబ్బందికి అవగాహన కల్పించారు. గ్యాస్ ఫైర్, మెటల్ ఫైర్, ఆయిల్ ఫైర్, చెక్క, కాగితాలతో కూడిన అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అగ్నిమాపక పరికరాలైన సీఓ-2, డీసీపీ, వాటర్ టైపు, ఫొం, వాటర్ పైప్ ఎక్స్ టాంగ్ వాషర్ లను ఏఅగ్ని ప్రమాదాలకు ఏపరికరం వాడాలో సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ జిల్లా నాణ్యత ప్రమాణాల అధికారి ఎం వాసుదేవరాజు, హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ పీ అనూష, సూపర్వైజర్ జయలక్ష్మి, అగ్నిమాపక సిబ్బంది పీ శ్రీకాంత్ రెడ్డి, సీహెచ్ శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ సుధీర్‌కుమార్

ఈదా ఫౌండేషన్ కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం

ప్రముఖ సైకాలజిస్ట్, కెరీర్ కౌన్సిలర్ డాక్టర్ సుధీర్ కుమార్ సంద్ర

ప్రజాశక్తి–గుంటూరు

దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న యువత తమ బాధ్యతలను గుర్తుచేస్తూ వందలాది కార్యక్రమాల ద్వారా జాగృతి కలిగిస్తున్న స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌ను స్ఫూర్తిగా తీసుకొని తమ లక్ష్యాలను సాధించుకోవాలని ప్రముఖ సైకాలజిస్ట్, కెరియర్ కౌన్సిలర్ డాక్టర్ సుధీర్ కుమార్ సంద్ర పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ వృత్తి విద్య కళాశాల 15వ వార్షికోత్సవంలో జీవితపు విలువలు, బాధ్యతలు గురించి ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శామ్యూల్ రెడ్డి ప్రసంగించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ఆనందబాబు మాట్లాడుతూ ఒకేషనల్ కళాశాల విద్యార్థినులు తమ కాళ్లపై తాము నిలబడేందుకు చదువుతోపాటు కెరియర్ గైడెన్స్ అవసరమని భావించి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఉద్యోగ సంఘ నాయకులు మద్దు జ్యోతి బాబు, ఎన్ శరత్ చంద్ర బోస్, అంజిరెడ్డి, సిహెచ్ ఎస్ఎస్ మూర్తి, షేక్ మీరావలి, కె చంద్రిక విజయలక్ష్మి సిహెచ్ కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అరసం రాష్ట్ర మహాసభ

ప్రజాశక్తి–తెనాలి

అభ్యుదయ రచయితల సంఘం(అరసం) 19వ రాష్ట్ర మహాసభలు ఈనెల 11, 12 తేదీల్లో స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్.చంద్రశేఖరరెడ్డి చెప్పారు. స్థానిక గాంధీనగర్‌లోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సభల కరపత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించే సభల్లో సదస్సులు, పుస్తకావిష్కరణలు, రచయితల పాదయాత్రలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. ప్రతిరోజుఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకూ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అరసం అఖిల భారత ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ సుఖదేవ్ సింగ్ సిర్సా ప్రారంభోపన్యాసంలో సభలు ప్రారంభమౌతాయన్నారు. అభ్యుదయ కవి, సాహితీవేత్త, ఏపి దళిత మహాసభ వ్యవస్థాపకులు డాక్టర్ కత్తి పద్మారావు తొలిరోజు కీలకోపన్యాసం చేస్తారన్నారు. కార్యక్రమంలో అరసం జాతీయ సమితి ప్రధాన కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి వల్లూరి శివప్రసాద్, మహాసభల ఆహ్వానసంఘం ప్రధాన కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, కొండముది రమేష్‌బాబు పాల్గొన్నారు.

మూడు దశల్లో ఏపీ ఎస్ఆర్ఎం బీటెక్ ప్రవేశ పరీక్షలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

దేశ వ్యాప్తంగా ఆరు క్యాంపస్‌లు ను కలిగి ఇంజినీరింగ్ విద్యాబోధనలో అంతర్జాతీయంగా పేరు గడించిన ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 2023 విద్యా సంవత్సరం బీటెక్ అడ్మిషన్లకు రంగం సిద్ధమైంది. ఇంజినీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం మూడు దశల్లో ఎస్ఆర్ఎం జాయింట్ ఇంజినీరింగ్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (ఎస్ఆర్ఎం జేఈఈఈ) నిర్వహించనున్నామని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ యలంపల్లి శివశంకర్ శుక్ర వారం ప్రకటనలో పేర్కొన్నారు. మొదటి దశ ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 21, 22, 23 తేదీల్లోనూ, జూన్ 10, 11 తేదీల్లో రెండో దశ, జులై 22, 23 తేదీల్లో, మూడో దశ బీటెక్ ప్రవేశ పరీక్షలను నిర్వహించనున్నామని ఆయన పేర్కొన్నారు. మొదటి దశ ఎంట్రన్స్ ఎగ్జామ్ రాయగోరు విద్యార్థులు ఏప్రిల్ 16వ తేదీ లోగాను, సెకండ్ ఫేజ్‌లో హాజరయ్యే వారు జూన్ 5, థర్డ్ ఫేజ్‌లో పరీక్ష రాసే వారు జులై 17వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. 10వ తరగతిలో 60 శాతం మార్కులు, ఇంటర్మీడియట్ మేథమేటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల్లో 60 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు ఏపీ ఎస్ఆర్ఎం బీటెక్‌లో చేరేందుకు అర్హులని వివరించారు. ఎంట్రన్స్ టెస్ట్ రిమోట్ ప్రొక్టోర్డ్ పద్ధతిలో జరుగుతుందనీ, అడ్మిషన్లు కోరు విద్యార్థులు ఎస్ఆర్ఎం వెబ్సైట్ (డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఎస్ఆర్ఎంఏపీ. ఈడీయూ. ఇన్)లో దరకాస్తు చేసుకోవాలని ప్రొఫెసర్ శివశంకర్ తన ప్రకటనలో కోరారు.

విజయదుర్గ సూపర్ మార్కెట్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక కొరిటపాడులోని, కొమ్మినేని గార్డెన్స్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన, విజయదుర్గ సూపర్ మార్కెట్‌ను శుక్రవారం ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ కార్పొరేటర్ యక్కలూరి మారుతి కోటి లింగారెడ్డి, యూనిలివర్ లిమిటెడ్ స్టాకిస్ట్ మువ్వల నరేష్, వాసవి యూత్ అధ్యక్షులు తూనుగుంట్ల నాగేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు, ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు, 35వ డివిజన్ వైసిపి ఇన్‌ఛార్జి టియల్‌వి అంజనేయులు, మన్నలూరి గౌరిశంకర్, వక్కలగడ్డ శివనాగేశ్వరరావు, గుడిపాటి భాస్కర్, రమణా రవిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో నాణ్యమైన, నమ్మకమైన అన్ని రకాల గృహ వినియోగ సరుకులను ఈ సూపర్ మార్కెట్ ద్వారా అందుబాటులో ఉంచటం అభినందనీయమన్నారు. ప్రజలు ఈ స్టోర్‌ను వినియోగించుకోవాలన్నారు. సంస్థ మేనేజింగ్ పార్టనర్స్ తొండెపు శ్రీనివాసరావు, హరిప్రసాద రావు, దామర్ల మురళీకృష్ణ, మోహమ్మద్ యాసీన్, మాచవరపు శ్రీసాయి అనీల్‌కుమార్ మాట్లాడుతూ గత 18 ఏళ్లుగా కస్టమర్ల ఆదరణతో కొనసాగుతున్న ఈ సూపర్ మార్కెట్, గహిణులకు సిద్ధంగా శుభ్రపరిచిన సరుకులను అందిస్తున్నట్లు చెప్పారు. సరుకులపై 50 నుండి 75 శాతం వరకూ డిస్కౌంట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రొవిజన్స్ స్పాన్సర్స్ కృష్ణ కుమార్ ఆగ్రో ప్రొడక్ట్స్, శ్రీ సాయి ఎంటర్ప్రైజెస్, శక్తి ఎంటర్ ప్రైజెస్, దేవి ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.


సూపర్‌మార్కెట్‌ను ప్రారంభిస్తున్న అప్పిరెడ్డి, తదితరులు

మాచర్లలో రూ.2 కోట్లతో నగరం వనం : డిఎఫ్ఒ

ప్రజాశక్తి - మాచర్ల : నగరాలలో గ్రీనరీని పెంపొందించేందుకు అటవీశాఖ ఆధ్వర్యంలో నగర వనం పేరిట నూతనంగా ప్రత్యేక కార్యక్ర మాలు చేపట్టినట్లు పల్నాడు జిల్లా ఫారెస్టు అధికారి ఎన్ రామచంద్రా రావు తెలిపారు. పట్టణంలోని రేంజి కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం రేంజి ప్రొటెక్షన్ సమావేశం జరిగింది. సమావేశంలో డిఎఫ్ఒ రామచంద్రారావు మాట్లాడుతూ నగరాలలో క్షీణిస్తున్న గ్రీనరీని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం నగర వనం పేరిట గ్రీనరీని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. మాచర్ల నుండి మండాది రహదారిలో ఇందుకు గాను 150 ఎకరాల భూమిని కేటయించి అభివృద్ధి చేసేందుకు రూ. 2 కోట్లతో ప్రతిపాదనలను ఉన్నాతాధికారులకు పంపినట్లు తెలిపారు. నగర వనంలో గ్రీనరీతో పాటు వాకింగ్ ట్రాక్, మంచినీటి వసతి, ఆట స్థలాలు, ట్రెక్కింగ్ ఏరియా, నక్షత్రవనం, పంచవటి వనాలు, మెడిసెన్ మొక్కలు ఇలా అన్నింటిని అభివృద్ధి చేస్తామన్నారు. అడవీలో ఉండే ఆహ్లాదకరమైన వాతావారణం ఇక్కడ ఉంటుందన్నారు. శాటిలైట్ ద్వారా అటవీ ప్రాంతంలో ఎక్కడైనా ఫైర్ జరిగితే వెంటనే తమకు నూతన టెక్నాలాజీ ద్వారా ఎస్.ఎం.ఎస్‌లు వస్తాయన్నారు. తద్వారా తాము వెంటనే ఫైర్ జరిగిన ప్రాంతానికి వెళ్ళి ఫైర్‌ను అదుపు చేస్తామన్నారు. అటవీ ప్రాంతానికి దగ్గర ఉండే గ్రామాలలోని ప్రజలకు అటవీ ప్రాంతాలలో జరిగే ఫైర్ గురించి, నివారణ గురించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇందు కోసం ముగ్గురు ఫైర్ వాచర్స్‌ను ఏర్పాటు చేసి వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. వేసవిలో ఫైర్ ప్రమాదాల నివారణకు ఫైర్ లైను ఏర్పాటు చేస్తామన్నారు. 60 హెక్టార్ల ఫ్లాంటేషన్ చేస్తున్నామని, 250 హెక్టార్లలో ఫ్లాంటేషన్ నిర్వహణలో ఉందన్నారు. వేసవిలో వన్యప్రాణులు అడవిని వీడి బయటకు రాకుండా ఉండేందుకు వాటి దాహర్తిని తీర్చేందుకు గుర్తించిన ప్రాంతాలలో నీరు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వన్యప్రాణులను సంరక్షించేందుకు కొందరిని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రస్తుతం రేంజి క్లాంపెక్స్‌లో 10వేల మొక్కలు పెంపకంలో ఉన్నాయన్నారు. మరుసటి సంవత్సరానికి ఇవి 1.5 నుండి 2 మీటర్లకు ఎదుగుతాయన్నారు. అటవీ, వన్య ప్రాణుల సంరక్షణ అంశంలో ప్రజలు తమకు సమాచారం ఇచ్చి సహకారాన్ని అందించాలన్నారు. సమావేశంలో ఫారెస్టు రేంజి ఆఫీసర్ ఆర్ శేఖర్, అధికారులు బివిఎల్ నాయక్, కె వెంకయ్య, వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతన్న పల్నాడు జిల్లా డిఎఫ్ఒ

రేషన్ సరఫరాపై తనిఖీలు చేపట్టండి : జెసి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



పౌరసరఫరాల విభాగము, పౌరసరఫరాల సంస్థ, తూనికలు కొలతలు శాఖ పనితీరు పై జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి శుక్రవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశములో ప్రతి నెల విధిగా చౌక ధరల దుకాణములు, యం.డి.యు వాహనములు, యం.యల్. యస్ పాయింట్, గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ బంకులు, అంగన్వాడి కేంద్రములు, మధ్యాహ్న భోజన పథకములు కూలంకుషంగా తనిఖీ చేసి సంబంధింత తనిఖీ నివేదికలు తప్పని సరిగా అందచేయాలని సూచించారు. చౌక ధరల దుకాణములు వద్ద సంబంధిత స్టాక్ బోర్డులను ప్రదర్శించిన ఫోటోలు జిల్లా కార్యాలయములో సమర్పించాలని కోరారు. తనిఖీ సమయములో అంగన్వాడి కేంద్రములలో నాణ్యమైన ఫోర్టిఫైడ్ బియ్యమును ఎక్కువ సమయము నాన బెట్టకుండా వంట వండే విధానమును గురించి వారికి అవగాహన కల్పించాలని ఆదేశించారు. తూనికలు కొలతలు శాఖ అధికారులను ప్రతి నెల విధిగా అన్ని శాఖలలోని కాటాలను విధిగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా పౌరసరఫరాల సంస్థ అధికారులను యం.యల్.యస్ పాయింట్ నందు నిత్యావసర సరుకులను పంపిణి చేయుటకు సరిమైన మోతాదులో కందిపప్పు, పంచదార నిల్వ వుండేటట్లు చూసుకొనవలెనని, నాణ్యమైన బియ్యంను స్టేజి-2 కాంట్రాక్టర్ ద్వారా సంబంధిత వెల్ఫేర్ హాస్టల్స్ కు ఎటువంటి అసౌకర్యము కలుగకుండా నిర్ణిత సమయంలో సరఫరా అయ్యే విధముగా చూడాలన్నారు. రైస్ మిల్లర్లు త్వరితగతిన నాణ్యమైన బియ్యం ఇచ్చేటట్లు చూడాలని కోరారు. జిల్లా సరఫరాల అధికారి యస్.పద్మశీ, జిల్లా మేనేజరు జి. లక్ష్మి, డిప్యూటీ కంట్రోలర్ షాలెం రాజు పాల్గొన్నారు.


లబ్దిదారులకు అందచేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యేలు తదితరులు

202 మందికి కళ్యాణమస్తు, షాదీతోఫా

ప్రజాశక్తి-గుంటూరు :పిల్లల చదువును ప్రోత్సహించడం, బాల్యవివాహాలను నివారించడమే లక్ష్యంగా సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ కళ్యాణ మస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాన్ని అమలు చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం తాడేపల్లి, సిఎం క్యాంపు కార్యాలయం నుంచి సిఎం జగన్‌మోహన్ రెడ్డి కళ్యాణమస్తు, షాదీతోఫా పథకాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. కార్యక్రమంలో గుంటూరు కలెక్టరేట్ నుండి కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కిలారి వెంకట రోశయ్య, డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి, రాష్ట్ర మైనార్టీల సంక్షేమశాఖ సలహదారు షేక్.మహమ్మద్ జియావుద్దీన్, రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో కళ్యాణమస్తు, షాదీతోఫా పథకం లబ్ధికి అర్హత పొందిన 202 నూతన వధూవరుల జంటలకు మంజూరు చేసిన రూ.1,89,40,000 చెక్కును లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ(ముస్లింలు మినహా), వికలాంగుల వధువులకు, రిజిస్టర్ చేసుకోబడిన బిల్డింగ్, ఇతర నిర్మాణరంగ కార్మికులకు వైఎస్సార్ కళ్యాణమస్తు పథకం ద్వారా, ముస్లిం మైనారిటీ వధువులకు షాదీ తోఫా ద్వారా ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందన్నారు. పేద కుటుంబాలకు చెంది పదవ తరగతి పాసై ఉండి, వధువుకు 18 సంవత్సరాలు, వరుడుకు 21 సంవత్సరాలు నిండిన వారు ఆర్థిక సహాయం కోసం వివాహం జరిగిన 30 రోజుల్లోపు సచివాలయాల ద్వారా లేదా నవశకం పోర్టల్ ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తులను పరిశీలించి అర్హత ఉన్న లబ్ధిదారులకు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ హరిహరనాధ్, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మధుసూదనరావు, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి గని, రాష్ట్ర ఎన్ఆర్ఈడీసీ డైరక్టర్ చిన్నప రెడ్డి, లబ్ధిదారులైన నూతన వధువరులు పాల్గొన్నారు.

శివారు ప్రాంతాల అభివృద్ధికి చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు :శివారుప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని నగర కమిషనర్ కీర్తి చేకూరి అన్నారు. స్థానిక స్వర్ణాంధ్రనగర్, బుడగ జంగాల కాలనీ ప్రాంతాల్లో రూ.1.60 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. శుక్రవారం స్వర్ణాంధ్ర నగర్ బుడగ జంగాల కాలనిలోని కాటిపాపల సమస్యలపై ఎమ్మెల్యే మేకతోటి సుచరితతో కలిసి తురకపాలెం రోడ్డులోని డబ్బూరి కన్వెన్షన్ హాల్లో అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. కార్పొరేటర్ ఏరువ సాంబిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర నగర్, జన్మభూమి నగర్ ప్రాంతాల్లో ఇప్పటికే రూ.1కోటి నిధులతో సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఒక్కో భవనంకు రూ.30 లక్షల అంచనాలతో బిసి, ఎస్.సి కమ్యూనిటి హాల్స్ నిర్మాణ పనులు కూడా జరుగుతున్నాయన్నారు. విలీన గ్రామాల్లో తాగునీటి సమస్య తీర్చేలా గోరంట్ల కొండ మీద రిజర్వాయర్ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. బుడగ జంగాల కాలనీ ప్రజల కోరిక మేరకు స్థానికంగా ఉన్న స్కూల్ పరిసరాల్లో ఉన్న స్థలాన్ని వెంటనే మెరక చేయడానికి చర్యలు తీసుకుంటామని, వీధి దీపాల ఏర్పాటుకు డిమాండ్ సిద్ధం చేయాలని ఈ.ఈ.ని ఆదేశిస్తామన్నారు. స్తంభాల గరువు రిజర్వాయర్ మరమ్మతులు జరుగుతున్నాయని, రానున్న వేసవిలోపు సరిపడా తాగునీరు అందించ డానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఎంఎల్ఏ మాట్లా డుతూ ఎన్నికల ముందు స్వర్ణాంధ్ర నగర్ తదితర ప్రాంతాలు వర్షం పడితే కనీసం నడవడానికి కూడా వీలులేని విధంగా ఉండేదని, ప్రస్తుతం సిసి రోడ్లు, డ్రైన్లతో అభివృద్ధి జరిగిందన్నారు. విలీన గ్రామాల్లో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలు కూడా వేగంగా పరిష్కారం అవుతున్నాయన్నారు. సమావేశంలో జిఎంసి ఇఇ శాంతిరాజు, కొండారెడ్డి, ఏసిపి బాబురావు, ఏడిహెచ్ రామారావు, జెడ్పీటిసి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ఆర్‌విఆర్ అండ్ జెసి వార్షికోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు ఆయా కోర్సుల్లో వ్యక్తిత్వ నైపుణ్యాన్ని పెంపొందించుకుని విజయ సాధన దిశగా రాణించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ కె.రామమోహన్‌రావు పేర్కొన్నారు. రెండ్రోజులపాటు జరగనున్న ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజనీరింగ్ కళాశాల 38వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. కోలోరిడో-2023 పేరుతో జాతీయ స్థాయి క్రీడా సాంస్కృతిక రంగాల్లోని వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. తొలి రోజు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రామమోహనరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని, జీవితం ఉత్సామంగా ఉండటానికి కళా ప్రావిణ్యం కూడా అవసరమన్నారు. కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలు చేరుకోవటానికి తమ కళాశాల వేదిక కావటం, కళాశాల 37 ఏళ్ల మైలురాయిలో రాష్ట్ర , జాతీయ స్థాయిలో ఎన్నో విజయాలతో పాటు అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన అమెరికా వంటి దేశాల్లో తమ కళాశాల విద్యార్థులు ఉన్నత పదవుల్లో ఉద్యోగాలతో పాటు, కంపెనీలు స్థాపించి ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే స్థాయికి చేరడం తమ కళాశాలకెంతో గర్వకారణమని అన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకష్ణ మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థుల అభీషం మేరకు వారు ఎంచుకునే రంగంలో ప్రోత్సాహం అందించినప్పుడే ఆ విద్యార్థి తనలో నైపుణ్యాన్ని అభివద్ధి చేసుకొని అందులో విజయాలు సాధించగలరన్నారు.ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కష్ణప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు వారి చదువుకి తగ్గ ఉద్యోగాల్లో రాణించాలంటే వారిలో వ్యక్తిత్వ నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. తెలుగు చలన చిత్ర నవ హీరో అట్లూరి రక్షిత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ భవిష్యత్ జీవితం విద్యార్థి దశపైనే ఆధారపడి ఉందని, విద్యాభ్యాసంలో వినోదం ఒక భాగంగానే వుండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి. శ్రీనివాసరావు,తదతరులు పాల్గొన్నారు.


నృత్య రూపకం ప్రదర్శిస్తున్న విద్యార్థినులు



మాట్లాడుతున్న డాక్టర్ రామమోహనరావు